# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శుక్రవారం | 27.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


## మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత

- ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
- ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
- పలువురు ప్రముఖుల సంతాపం



**న్యూఢిల్లీ,ప్రజాభూమి**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు.

ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు.మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.

# మనమంతా కలసి పనిచేద్దాం రండి

- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు



**హైదరాబాద్,ప్రజాభూమి:**

కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయ నుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ

మిగతా 2లో

## జన గణనలో కుల గణన చేపట్టాలి

- జనాభా దామాషా ప్రకారం పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం
- సీడబ్ల్యూసీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




**బెళగావి, ప్రజాభూమి:**

జన గణనలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు... కుల గణనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం తెలిపారు. బెళగావిలో గురువారం జరిగిన సీడబ్ల్యూసీ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కులగణన చేపట్టడం ద్వారా తెలంగాణ దేశానికే మార్గదర్శిగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా చేపట్టనున్న జన గణనలో కులగ ణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పోరాటం చేయాలని ఆయన సూచించారు. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మాన చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదన మేరకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. త్వరలో చేప్టటనున్న నియోజకవర్గాల పునర్విభజనలోనూ ఏఐసీసీ తగు

మిగతా 2లో...

## గ్రూప్ -1అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్



**హైదరాబాద్,ప్రజాభూమి**

గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్-1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్-1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్-1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు



**హైదరాబాద్, ప్రజాభూమి :**

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతు న్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## మహా కుంభ మేళాకు భారీగా ఏర్పాట్లు

- ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు
- అడర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు



2లో

## శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే
- బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

2లో



## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

**హైదరాబాద్, ప్రజాభూమి :**

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

**హైదరాబాద్, ప్రజాభూమి :**

శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు. టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇంవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలన్నారు. ఒక మహిళ ప్రాణం పోవడంతోనే సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదని చెప్పారు. ఎవరిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టలేదన్నారు.

## మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

**అలహాబాద్,ప్రజాభూమి:**

మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధు వులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళా కు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచ నాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబా టులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు. అధికారులు.ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభ మేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదక రమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించ డానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించను న్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ అధికారు లు, ఉద్యోగులు మోహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్టేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్టేట్లు, ముగ్గురు నాయబ్ తహసీ ల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియమించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటో కాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సంద ర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాతరకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేం దుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌక ర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు.. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించను న్నా రు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించుకున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి.

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..








మొదటిపేజీ తరువాయి

రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమం లో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుం దని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ చైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ చైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

## జన గణనలో కుల గణన చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయప డ్డారు. జనాభా ప్రాతిపదికన నియోజకవ ర్గాల పునర్వి భజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో ఏఐసీసీ వ్యూహాత్మకంగా వ్యవహరించి అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు కొలిక్కి వచ్చిన నేపథ్యంలో దానిపై కాంగ్రెస్ పార్టీనే ఎక్కువగా ప్రచారం చేయాల్సి ఉందని సీఎం సూచించారు. మహిళా బిల్లు విషయం లోనూ బీజేపీ రిజర్వేషన్లను తనకు అనుకూలంగా చేసుకునే అవకాశాలున్నందున కాంగ్రెస్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం అన్నారు..

**- కుల గణనతో విప్లవాత్మకమైన మార్పులు....**

**మహేశ్ కుమార్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు**

రాహుల్ గాంధీ ఆలోచనలతో చేపట్టాలని నిర్ణయించిన కులగణన తో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఇది దేశం అంత స్వాగతించాల్సిన అంశమని అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు లాంటిదని అన్నారు.కులగణనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దానిని ప్రారంభించడం ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బెళగావి సీడబ్ల్యూసీ సదస్సులో ఆయన ప్రసంగించారు. అత్యంత పకడ్బందీగా అన్ని వర్గాల ఆలోచనలను స్వీకరించి ఒక అద్భుతమైన ప్రశ్నావళి రూపొందించి తెలంగాణలో కుల గణన సర్వే చేపట్టామని, ఇప్పటికే 90 శాతం పూర్తయిందని ఆయన చెప్పారు. బీజేపీ రాజ్యాంగాన్ని, చరిత్ర ను తిరగరాయలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి తరుణంలో దేశానికి సేవలు, త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవితాలను నేటి తరానికి వివరించాల్సి ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సరిగ్గా వంద ఏళ్ల క్రితం ఇదే బెళగావిలో మహాత్మా గాంధీని సీడబ్ల్యూసీ ఏఐసీసీ అధ్యక్షునిగా ఎన్నుకుందనియ ఆయన గుర్తు చేశారు. ఆ తర్వాత కాలంలో ఏ పదవిని స్వీకరించకపోయినప్పటికీ ప్రపంచమంతా నేటికీ ఆయన సిద్ధాంతాలను అనుసరించడానికి ఆయన పాటించిన విలువలు, ఆదర్శప్రాయమైన జీవనమే కారణమని పీసీసీ అధ్యక్షుడు కొనియాడారు.

## మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

**- బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది**

**- బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు**



**బెంగళూరు,ప్రజాభూమి**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చేపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18-19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్‌ను అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్య సభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

# రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

**- టాటా గ్రూప్సంస్థల ద్వారా కల్పనకు నిశ్చయం**

**- టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్**

**ముంబయి,ప్రజాభూమి:**

రాబోయే ఐదేళ్లలో టాటా గ్రూప్సంస్థల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. తయారీ రంగంలో త్వరలో భారత్‌లో స్వర్ణయుగం రాబోతోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాటరీలు, సెమీ కండక్టర్లు, విద్యుత్ వాహనాలు, సోలార్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ



అనిశ్చితులు 2024 సంవత్సరాన్ని అనూహ్య సంవత్సరంగా మార్చేశాయని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ ఇయర్ ఎండ్ నోట్‌ను విడుదల చేశారు. 2024 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భౌగోళికంగా, రాజకీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇవి ప్రపంచ స్థూల ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చి వేశాయన్నారు.

ఉక్రెయిన్, గాజా, సూడన్‌లో నెలకొన్న యద్ధ వాతావరణం, బంగ్లాదేశ్, దక్షిణ కొరియాలో ప్రజా ఆందోళనలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. భవిష్యత్‌లోనూ ఇమ్మిగ్రేషన్, టెక్నాలజీ, ప్రపంచ వాణిజ్యం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురుకానున్నాయని పరోక్షంగా ట్రంప్ పాలన గురించి ప్రస్తావించారు. వయో భారంతో అక్టోబర్ 9న దూరమైన రతన్ టాటా గురించీ తన లేఖలో ప్రస్తావించారు. తనదైన వ్యక్తిత్వం, దూరదృష్టి, వ్యూహాలతో టాటా గ్రూప్ వ్యాపార నమూనాను సమూలంగా మార్చివేసిన రతన్ టాటా ఈ ఏడాదే దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. వ్యక్తిగతంగా తాను ఓ మార్గదర్శకుడిని కోల్పోయానంటూ ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా 2024లో గ్రూప్ సాధించిన ఘనతలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# నో బెన్‌ఫిట్ షోస్

## - నో..టిక్కెట్ రేట్స్ హైక్
## - తేల్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, ప్రజాభూమి

అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన మేరకు ఇకపై రిలీజయ్యే సినిమాలకు బెన్ఫిట్ షోలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా టికెట్ల రేట్ల పెంపు కూడా ఉండబోదని స్పష్టం చేశారు. తాను అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడే ఉన్నానని చెప్పారు. శాంతి భద్రతల విషయంలో రాజీ ఉండబోదని తేల్చి చెప్పారు. దీంతో ఇకముందు తెలంగాణ సినిమాల విడుదల సమయంలో ఇష్టం వచ్చినట్లుగా షోలు వేసి, అధిక డబ్బులు వసూలు చేసే ఆగత్యం ఉండదు. చిన్న థియేటర్లు ఇది లబ్ది చేకూర్చనుంది. సామాన్యుడికి కూడా సినిమా చూసే భాగ్యం కలుగనుంది. సంక్రాంతి సినిమాల నుంచే ఇది ప్రారంభం కానుంది.కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డితో సినీ నిర్మాతలు, దర్శకులు, ముఖ్యులతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సీఎం క్లారిటీ ఇచ్చారు. సినీ పరిశ్రమకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని చెబుతూనే.. ఇకపై బౌన్సర్ల విషయంలోనూ కఠినంగా ఉంటామని సీఎం తెలిపారు. సంధ్య థియేరట్ లో చోటు చేసుకున్న ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్లే తమ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుందని చెప్పారు. ఇకప ఫ్యాన్స్ ను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని అన్నారు. డ్రగ్స్ కు వ్యతిరేకంగా, మహిళా భద్రతపై క్యాంపెయిన్ చేయాలని సూచించారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్టీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో వ్యవహరించాలని సూచించారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజాన్ని సినీ పరిశ్రమ ప్రమోట్ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన భేటీకి 50 మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. 21 మంది నిర్మాతలు, 13 మంది దర్శకులు, 11 మంది నటులు ఉన్నారు. నిర్మాతల్లో అల్లు అరవింద్, సురేశ్ బాబు, కె ఎల్ నారాయణ, దామోదర్, బీవీఎస్ఎన్ ప్రసాద్, చినబాబు, దానయ్య, కిరణ్, రవి, స్రవంతి రవి కిషోర్, నాగబాబు, టీజీ విశ్వప్రసాద్, ప్రసన్న, యూవీ వంశీ, సుధాకర్ రెడ్డి, నాగవంశీ, సునీల్ - అనుపమ, గోపీ ఆచంట, సి.కల్యాణ్, రమేశ్ ప్రసాద్, భరత్ భూషణ్ ఉన్నారు. దర్శకుల్లో రాఘవేంద్రరావు, కొరటాల శివ, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్, వంశీ పైడిపల్లి, హరీశ్ శంకర్, వీర శంకర్, బాబీ, వేణు శ్రీరామ్, వేణు యెల్దండి, విజయేంద్రప్రసాద్‌తోపాటు నటులు నాగార్జున, వెంకటేశ్, వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్, కల్యాణ్ రామ్, శివ బాలాజీ, అడివి శేష్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, రామ్ పోతినేని ఈ సమాశానికి హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ నుంచి ముఖ్యులెవరూ ఈ చర్చలకు రాకపోవడం గమనార్హం. చిరంజీవి గానీ, నాగేంద్రబాబు హాజరు కాలేదు. అయితే నాగబాబు కుమారుడు వరుణ్ తేజ్, చిరంజీవి మేనల్లుడు సాయిధరమ్ తేజ్ మాత్రమే హాజరయ్యారు. సినిమా టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు అనేది చాలా చిన్న అంశం అని నిర్మాత దిల్ రాజు అన్నారు. హైదరాబాద్ లో ఇతర భాషల షూటింగ్ లు జరుగు తున్నాయి. ఇపుడు వరల్డ్ హాలీవుడ్ సినిమా షూటింగ్ లు జరగాలని సీఎం అన్నారు. 15 రోజుల్లో మీటింగ్ ఏర్పాటు చేసుకొని సీఎం కి రిపోర్ట్ ఇస్తాం అని అన్నారు.

# 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనం

## - వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక కౌంటర్ల ద్వారా టిక్కెట్ల విక్రయం



తిరుమల,ప్రజాభూమి


తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి తిరుపతి, తిరుమలలో సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుండి 1.20 లక్షల టోకెన్లు భక్తులకు జారీ చేస్తామని, తదుపరి రోజులకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లు జారీ చేస్తామని ఈవో తెలిపారు.తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి, భూదేవి కాంప్లెక్స్, జీవకోన హైస్కూల్, ఇందిరా మైదానం , శ్రీనివాసం, విష్ణునివాసం, బైరాగిపట్టెడలోని రామానాయుడు స్కూల్, ఎంఆర్ పల్లి స్కూల్‌లతో పాటు తిరుమలలో బాలాజీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో తిరుమల స్థానికుల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులు తమ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని, టోకెన్లు పొందిన భక్తులకు ఈసారి వారి ఫోటో గుర్తింపుతో కూడిన స్లిప్‌లను జారీ చేస్తామని తెలిపారు. టోకెన్లు లేని భక్తులకు ఈ 10 రోజులలో శ్రీవారి దర్శనం ఉండదని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నామని, వేచి ఉండే భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న కౌంటర్ల కేంద్రాలను టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ జేఈవో గౌతమి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌లతో కలిసి ఈవో తనిఖీ చేశారు. ఈవో వెంట సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్ పోర్ట్ జీఎం శేషారెడ్డి, తదితర టీటీడీ అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# తప్పెవరిది..? ప్రభుత్వానిదా..? ప్రేక్షకుడిదా..?!

## - పుష్పా-2 బెనిఫిట్ షో నేర్పిన గుణపాఠం ఎవరికి...?!







అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్పా-2 బెనిఫిట్ షో నేర్పించిన గుణపాఠం ఎవరికో చర్చించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. గడచిన మూడు వారాలుగా... హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట... రేవతి మరణం... శ్రీతేజ ఆస్పత్రిపాలు... పోలీసుల కేసు నమోదు... హీరో అల్లు అర్జున్ అరెస్టు... రిమాండ్.. విడుదల... కేసు ఉపసంహరించుకుంటానని ప్రకటించిన రేవతి భర్త భాస్కర్. ఇవే అంశాలు వార్తల్లో ప్రధానాంశాలుగా కనిపిస్తున్నాయి.. టీవీ ఛానళ్లలో వినిపిస్తునే ఉన్నాయి. వాస్తవానికి బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వడమే ఇక్కడ మొదటి అంశం. కోట్ల రూపాయల ఖర్చుపెట్టి తీసే సినిమారంగం వారికి బెనిఫిట్ షోలు వేసుకోవడానికి ప్రభుత్వం అర్ధరాత్రి సమయాల్లో అనుమతించడం... అక్కడ తలెత్తే పరిస్థితులకు కారకులు మేం కాదంటే.. మేం కాదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సంధ్యా థియేటర్ లో ప్రదర్శించే బినిఫిట్‌షోకు హీరో అల్లు అర్జున్ హాజరవుతారన్న యాజమాన్యం లేఖపై స్థానిక చిక్కడపల్లి పోలీసులు అక్కడి తాజా పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అనుమతి నిరాకరించడంతో వెనక్కి తగ్గాల్సింది. కానీ పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేయడం వల్ల ఈ పరిస్థితికి కారణమైందనే చెప్పాలి. అల్లరి జరుగుతోంది... తొక్కిసలాటలో ఒక మహిళ మృత్యువాతపడిందన్న వార్త విన్న వెంటనే... హీరో అర్జున్ తక్షణమే స్పందించి ఉంటే పరిస్థితి చేయిదాటిపోయి ఉండేది కాదు. పోలీసులు కేసు నమోదు చేసిన తరువాత.. రిమాండ్.. బెయిల్ లభించిన తరువాత బాధిత కుటుంబాన్ని పరామర్శించడం ఏమిటో..? అర్థం కాని ప్రశ్న. కేసు నమోదు చేసినంత మాత్రాన పోలీసులు బాధిత కుటుంబాన్ని పరామర్శించవద్దని ఏ కోర్టులూ.. ఏ పోలీసు అధికారీ ఎవ్వరికీ చెప్పరు.. మరి మీకు అటువంటి సలహా..సూచన చేసింది ఎవరో అర్థంకావడం లేదు. పైగా రిమాండ్‌కు వెళ్లి తిరిగి వచ్చిన తరువాత పరామర్శించడం తప్పనిసరిగా కేసును నీరుగార్చ డానికే అని మాత్రం చెప్పక తప్పదు. ప్రస్తుత పరిస్థితిలో... హీరో అల్లు అర్జున్ చుట్టూ సమస్యలు చుట్టుముడుతున్నాయన్న ఉద్దేశంతోనే.. ప్రముఖ నిర్మాత.. ప్రస్తుత తెలంగాణ ఫిల్మ్‌కార్పొరేషన్ చైర్మన్ దిల్‌రాజు రంగం ప్రవేశం చేశారనే చెప్పాలి. సంఘటన జరిగి మూడు వారాలు అయ్యింది. పైగా దిల్‌రాజు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఈ సంఘటనపై సుధీర్ఘంగా మాట్లాడిన తరువాత దిల్‌రాజు రాజీ ఫార్ములాను తెరమీదికి తెచ్చారన్న వాదనలు వినిపిస్తున్నాయి. సంఘటన జరిగిన వెంటనే.. సినీపరిశ్రమ స్పందించి ఉంటే.. ఇప్పుడు ఇన్ని విమర్శలు వచ్చేవి కావు. పైగా సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా... ఇకపై రాష్ట్రంలో బెనిఫిట్ షోలకు ఎలాంటి అనుమతులు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. దీంతో యావత్ సినీ రంగం అంతా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. చిన్న బ్యానర్ పై రూపొందించే చలన చిత్రాలకు ఈ బెనిఫిట్ షోలు కాస్తంత ఊపిరి తీసుకోవడానికి వీలుపడే అవకాశం ఉండేది. ఇప్పుడా పరిస్థితి చేయి దాటిపోయింది. శాసనభలోనే చేసిన ప్రకటనకు సీఎం ఎప్పుడు కట్టుబడే ఉండాలి కాబట్టి.. ఇక తెలంగాణాలో బెనిఫిట్ షో అనే పదం వినిపించకపోవచ్చు... పుష్ప-2 సినిమా ప్రీ రిలీజ్.. బెనిఫిట్ షో.. రిలీజ్.. అన్నీకలబోసి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయని చెప్పక తప్పదు. అంతా.. చనిపోయిన రేవతి కుటుంబానికి సహాయం చేస్తున్నామనే ఒక్క మాటపైనే నిలబడుతున్నారు తప్ప... రేపు ఆ చిన్నారి శ్రీతేజ ఆరోగ్యంతో ఆడుకునే సమయంలో అమ్మా... అని పిలిస్తే.. పలికేదెవరు..? ఆదరించేవారెవ్వరు..? ఆ పిల్లాడికి తల్లిని ఎవరు తెచ్చిస్తారు..? పోలీసుల ఆదేశాలను ధిక్కరించిన సంధ్యా థియేటర్ యాజమాన్యమా..? తప్పైంది... క్షమించండి అనే ఒక్క మాటతో తల్లి తిరిగొస్తుందా..? లేదంటే.. కోట్లకు కోట్లు డబ్బిస్తే అమ్మ వచ్చేస్తుందా..? రేవతి భర్త.. అల్లు అర్జున్‌పై అభిమానంతోనో.. మరే ఇతర కారణాలతోనో కేసు ఉపసంహరించుకోవచ్చు... కానీ జీవితాంతం తన తనయుడు శ్రీతేజకు తల్లి మరణం గురించి సమాధానం చెప్పాల్సిందేగా..? అనవసరంగా పోలీసులపై అవాకులు చవాకులు పేలుతున్నారు కొందరు. అసలు బెనిఫిట్ షోకు రావద్దు మొర్రో అంటే.. వినకుండా వచ్చి... ఇంతటి పరిస్థితికి కారణమైతే... ఆధారాలతో కోర్టుకు వెళ్లిన విచారణాధికారులపై ఎందుకు అంత మంటో అర్థం కావడం లేదు. ఇది నేనంటున్నది కాదు.. సాక్ష్యాత్తు రిటైర్డ్ పోలీసు ఉన్నతాధికారులే చెబుతున్న మాట.. నిజమే కదా..!

ఇదే కేసులో.. ఈ మధ్య కొత్త కోణం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఒక సమాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకున్నారని.. అందుకే అల్లు అర్జున్‌పై ఇలా రివేంజ్ తీసుకున్నారనే వాదనను తెరమీదికి తెచ్చారు కొంతమంది కుహనా రాజకీయనాయకులు. ఇక్కడ నష్టం జరిగిన వాళ్లగురించ చర్చించే కంటే... ప్రస్తుత పరిస్థితికి కారణమైన వారిని కాపాడేందుకు చాలామంది కంకణబద్ధులై ఉన్నట్లుగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో నిరాధారమైన అంశాలను ప్రస్తావించేందుకు ఏమాత్రం వీలు లేదు. ఎందుకంటే.. శాసనసభలో మాట్లాడిన ప్రతీ ఒక్క అంశం.. మాటా.. అధికారికంగా రికార్డుల్లో ఉంటుంది. కానీ సీఎం హౌస్‌లో మాట్లాడిని కొద్దిసేపటికే.. అల్లు అర్జున్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి దానికి కౌంటర్ ఇవ్వడం.. దేనికి సంకేతం..? బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కోర్టు కేసు అడ్డం వచ్చింది కానీ... ప్రెస్‌మీట్ పెట్టడానికి అభ్యంతరం లేదా..? అనే అంశంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. పోలీసులు ఒక ప్రముఖ హీరోపై కేసు నమోదు చేయాలంటే.. వారి దగ్గర తగినన్ని సాక్ష్యాధారాలు ఉంటేనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు.. కోట్లఖర్చుతో పెద్దపెద్ద సినిమాలు తీసే వారికి.. ఈ చిన్న విషయం అర్థం కాదా..? లేదంటే తెలియదా..? తాజాగా అల్లు అరవింద్, దిల్‌రాజులు కిమ్స్ ఆసుత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శించి.. భారీ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమే అయినా... ఎప్పుడో చేయాల్సింది.. చాలా ఆలస్యంగా చేశానే చెప్పాలి.. ఘటన జరిగిన 48 గంటల్లో ఈపని చేసుంటే... పుష్పా-2 చిత్రం విజయోత్సవాలను జరుపుకునే వారు.. కానీ చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నారన్న చందాన ఇప్పుడా పరిస్థితి ఏర్పడింది... పుష్పా-2 ఎంత కలెక్షన్ తెచ్చిందనే విషయం మర్చిపోయి.. ఈ చిత్రం ద్వారా హీరో అల్లు అర్జున్‌కు, నిర్మాత మైత్రీ సంస్థతో పాటు.. దర్శకుడు సుకుమార్‌కు కెరియర్‌లో ఒక మచ్చ తెచ్చినట్లయ్యింది. ఇప్పుడు అల్లు అర్జున్ కోట్లు గుమ్మరించినా.. పోయిన పేరు తిరిగి రావడం కష్టమే అనిపిస్తోంది. గతంలో ఎన్ని ఛారిటీ సంస్థలకు ఎన్నెన్ని కోట్ల నిధులు ఇచ్చినా... రాని పేరు.. ఒక్క చిన్న పొరపాటుతో అంతా తుఫాను భీభత్సానికి కొట్టుకుపోయినట్టు తన కెరీర్‌లో ఒక స్పాట్.. అయితే పడింది. ఇది భవిష్యత్ లో ఎటువంటి అడుగులు వేయాలో నేర్పించిందని గ్రహించడంతోపాటు... ఒక సినిమా తీయడం వల్ల వేలాది మంది సినీ పరిశ్రమలోని కార్మికులకు ఎంత ఉపాధిని అయితే కల్పిస్తారో... ప్రజల మనోభావాలు.. ప్రేక్షకుల భద్రత కూడా అంతే అని సినీ రంగం ప్రముఖులకు గ్రహించాలి. ఘటన దురదృష్టకరం.. రేవతి ఆత్మకు శాంతి కలగాలి.. చిన్నారి.. శ్రీతేజ త్వరగా కోలుకోవాలి.. తల్లిని త్వరగా మర్చిపోవాలి... అతడి ఆలనాపాలనా చూడటంతో తండ్రి భాస్కర్ ఎక్కడా లోపం లేకుండా చూడాలి... సినిమా అంటే ఆ ఇంటిల్లపాదికీ వినోదం కావాల కానీ.. శాశ్వతంగా విషాదాన్ని నింపకూడదు... రిలీజ్ అయిన రోజే సినిమా చూడనక్కర్లేదు.. కాస్త ఆగి మరీ చూడొచ్చు.. ప్రియమైన హీరో.. హీరోయిన్లు ఎక్కడికీ పారిపోయు... వెండితెరపై సినీ వెలుగులు పండించినంత కాలం.. వారు ఉంటారు. సినీ ప్రేక్షకులు... అభిమానులు కూడా ఆలోచనలతో ముందుకు వెళితేనే మంచింది. రేవతి కుటుంబానికి సినిమారంగం అండగా ఉంటుందని, భాస్కర్‌కు ఉద్యోగ అవకాశం, ఇద్దరు చిన్నారుల విద్యాభ్యాసానికి అయ్యే ఖర్చులు భరిస్తామన్న అల్లు అరవింద్, దిల్‌రాజ్‌లు ఇచ్చిన భరోసా... నిలుపుకోవాలని కోరుకుందాం.

- వి.వి.వెంకటేశ్వరరావు
సీనియర్ జర్నలిస్టు

# విశాఖ ఉక్కుపై మోడీ సవతితల్లి ప్రేమ

## - తక్షణమే సెయిల్‌లో విలీనం చేయాలి
## - కర్నాటకపై ఉన్న ప్రేమ విశాఖపై లేదు
## - పిసిసి చీఫ్ షర్మిల ఘాటు విమర్శలు


విజయవాడ, ప్రజాభూమి



విశాఖ ఉక్కును ఉద్ధరిస్తున్నామని కేంద్రం చెప్తున్నవన్నీ అసత్యాలేనని, స్టీల్ ప్లాంట్ మీద కేంద్రానికి ఉండేది ఎన్నటికీ సవతి తల్లి ప్రేమనేనని పిసిసిచీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. మోడీకి కన్నడ ఉక్కు మీదున్న ప్రేమ ఆంధ్రుల హక్కు మీద లేదని తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ స్టీల్ ను దివాలా తీయించే ఎత్తుగడలు సాగుతూనే ఉన్నాయని,- మోడీ సన్నిహితులకు పదో పరక కింద అమ్మే కుట్రలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రైవేటీకరణ లేదు అంటూనే రూపాయి సహాయం చేయకుండా ప్లాంట్ ను మూసేసే కుట్ర కేంద్రం చేస్తుందన్నారు. కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ఊఆ కుమారస్వామి ప్రాతినిధ్యం వహించే రాష్ట్రంలో కర్ణాటక స్టీల్ ప్లాంట్ కి రూ.15వేల కోట్ల సహాయం అందించి ఆ స్టీల్ ప్లాంట్ ను బ్రతికించారని అన్నారు. కేవలం 243 మంది పనిచేసే కర్ణాటక స్టీల్ ప్లాంట్ కు పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చిన కేంద్రానికి.. 26 వేల మంది పనిచేసే విశాఖ స్టీల్ ను ఆదుకోవడానికి మనసు లేదని విమర్శించారు. ఇద్దరు ఎంపీలు ప్రాతినిథ్యం ఉండే జెడిఎస్ రూ.15వేల కోట్లు నిధులు రాబట్టుకుంటే.. బిజెపికి ఊపిరి పోసిన టీడీపీ,- జనసేన పార్టీలు మోడీకి సలాం కొడుతున్నాయని.. 18 మంది ఎంపీలు కేంద్రానికి గులాంగిరి చేస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, ముడిసరుకు కొరతతో ఉత్పత్తి తగ్గిందని, - ప్లాంట్ దివాలా తీసే స్థాయిలో ఉందని, కేంద్రం తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకోవాలని కోరారు. కార్మికులు 1400 రోజులుగా ఉద్యమాలు చేస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మోడీతో మిట్టల్ స్టీల్ గురించి చర్చ చేస్తున్నారని మండిపడ్డారు. - వైజాగ్ స్టీల్ కు కేంద్రం నిధులు ఇవ్వాలని.. ప్లాంట్ ను సెయిల్‌లో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి ప్రారంభించి.. భవిష్యత్తులో 20 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని సూచించారు. - ఇవి సాధించడం చేతకాకపోతే వెంటనే ఔాం భాగస్వామ్యం నుంచి టీడీపీ, జనసేనలు తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

# అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

## - రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు



హైదరాబాద్, ప్రజాభూమి

సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్‌ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## విషమంగా మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి

హైదరాబాద్, ప్రజాభూమి

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

# చలితో ఉత్తరాది గజగజ

## - దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
## - రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం



న్యూఢిల్లీ, ప్రజాభూమి

జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

## - కేసులతో భయపెట్టలేరని విమర్శలు
## - ఇచ్చిన హామీలపై శ్రద్ధ పెట్టాలన్న వేముల ప్రశాంత్‌రెడ్డి



నిజామాబాద్,ప్రజాభూమి

ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేములు ప్రశాంతరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయే తప్ప ఏ రంగం పైనా శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు సినీ హీరో అల్లు అర్జున్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కారు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నదని వేముల మండిపడ్డారు. కేసులతో తమ గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని గురువారం విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్‌ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. కేటీఆర్ అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతున్నదని, ప్రజా సమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని ÷ాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని బనాయిస్తున్న కేసులను ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి.. క్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. కేసీఆర్ సైనికులం, తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టుకొచ్చిన మమ్మల్ని మీ చిల్లర వ్యూహాలు భయపెట్టలేవు. పోరాటం మాకు కొత్త కాదు. అక్రమ కేసులతో గొంతు నొక్కలేరని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలు అమలుచేయలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని అన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి

## - మహిళను నిట్టనిలువునా మోసం చేసిన బాబు
## - వైసిపి మహిళ విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి

విశాఖపట్టణం,ప్రజాభూమి




క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరొకసారి మహిళలను నిట్ట నిలువుగా మోసం చేసారని శాసన మండలి సభ్యురాలు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి ఘాటుగా విమర్శించారు. విశాఖలోని ఆమె క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ తో పాటు పండగ కానుకలు కూడా ఇస్తానని ప్రకటించారని, క్రిస్టమస్ కానుక ఏది చంద్రబాబు నాయుడు అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఎన్నో పథకాలు మహిళలకు ఇస్తానని చెప్పి నమ్మించి ఓట్లు వేయించుకొని ఈరోజు నట్టేట ముంచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు అయినా మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ పథకం కూడా అమలు చేయలేదని,తల్లికి వందనం పథకం కింద ప్రతి బిడ్డకి 15000 రూపాయలు ఇస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు డిసెంబర్ వచ్చినా ఇవ్వకుండా రాష్ట్రంలో ఉన్న 80 లక్షల మంది విద్యార్థులను నిట్టనిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు.విద్య దీవెన లేదు, వసతి దీవెన లేదు,పెద్ద చదువులు చదివే పిల్లల ఫీజులు తల్లిదండ్రులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఎన్నికల సమయంలో 50 సంవత్సరాలు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు పెన్షన్ ఇస్తానని ఈరోజుకు ఇవ్వలేదని మండిపడ్డారు. ఫ్రీ బస్సు పథకాన్నిఅన్ని రాష్ట్రాలు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అమలు చేశాయని, రాష్ట్రంలో మాత్రం కమిటీల పేరుతో కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి 7 నెలలైనా ఏ ఒక్క ఆడబిడ్డకు పెళ్లి కానుక అందలేదని, 19 నుంచి 59 సంవత్సరాల మహిళలకు మహాశక్తి పథకం కింద నెలకి 1500 చొప్పున సంవత్సరానికి 18000 ఇస్తానని ఎన్నికల హామీల్లో ఊదరగొట్టారని, బ్జడెట్లో దానికోసం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా మహిళలను మోసగిస్తున్న మోసపూరిత ప్రభుత్వంగా ఈ కూటమి ప్రభుత్వం నిలిచిందని ఎద్దేవా చేసారు. మహిళా ద్రోహి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు నిలిచారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేసారని, అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసి గంజాయిని అరికట్టాలని, విచ్చలవిడిగా ఏర్పాటుచేసిన బెల్ షాప్స్ తక్షణమే తొలగించాలని వరుదు కళ్యాణి ప్రకటనలో డిమాండ్ చేసారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు



తిరుమల, ప్రజాభూమి

వేంకటేశ్వరస్వామిని మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, అమర్నాథ్ రెడ్డి దర్శించుకున్నారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఎటువంటి ఘర్షణలు లేకుండా శాంతియుతంగా, నిజాయితీగా జరగాలని శ్రీవారిని గతంలో కోరుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఆ దేవ దేవుడిని ప్రజలు ఎలా అయినా ప్రార్థించవచ్చుని, ఆ స్వేచ్ఛ భగవంతుడు మనందరికీ ఇచ్చారని ఆయన అన్నారు. మహిళలపై దాడులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, కఠినమైన శిక్షలు అమలు చేస్తేనే నేరాలు చేయాలనుకునే వారి వెన్నులో వణుకు పుడుతుందని ఆయన చెప్పారు. తప్పు ఎవరు చేసినా కఠిన శిక్షలు విధిస్తేనే ఆడవారికి నిజమైన రక్షణ కల్పించిన వాళ్లమవుతామని గవర్నర్ చెప్పుకొచ్చారు. మరోవైపు జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠద్వార దర్శనాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించనున్నారు. ఆ తర్వాత భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. కోయిల్ ఆళ్వార్ నేపథ్యంలో 7వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు టీటీడీ ప్రకటించింది. దీంతో 6వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను తీసుకోమని ఆలయ అధికారులు తెలిపారు.

# ఇండియాలో కూటమిలో భగ్గుమన్న విభేదాలు

## - ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

న్యూఢిల్లీ, ప్రజాభూమి



ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది. రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.

## ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్

# సేవలో అంతరాయం

## - అసహనం వ్యక్తం చేసిన ప్రయాణికులు




న్యూఢిల్లీ, ప్రజాభూమి

రైల్వే టికెట్ల బుకింగ్ కోసం ఏర్పాటైన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మెయింటెనెన్స్ కారణంగా సర్వర్ డౌన్ అయ్యింది. ఫలితంగా గురువారం ఉదయం కొన్ని గంటల పాటు ఐఆర్‌సీటీసీ సేవలు నిలిచిపోయాయి. ఉదయం తత్కాల్ టికెట్స్ బుకింగ్ సమయంలో ఈ సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్ ఓపెన్ అవ్వట్లేదని పలువురు యూజర్లు ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాము రైలు ప్రయాణ టికెట్లు బుక్ చేసుకోలేక పోతున్నామంటూ పేర్కొంటున్నారు. ఈ సమస్యపై ఐఆర్‌సీటీసీ స్పందించింది. మెయింటెనెన్స్ కారణంగా ఈటికెట్ సేవలు అందుబాటులో లేవని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. టికెట్ రద్దు చేసుకోవడానికి, ఫైల్ టీడీఆర్ కోసం కస్టమర్ కేర్ నెంబర్ 14646, 08044647999, 08035734999కు ఫోన్ చేయాలని సూచించింది. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో అంతరాయం కలగడం ఈ నెలలో ఇది రెండో సారి. రెండు వారాల క్రితం కూడా ఇదే సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. అప్పుడు కూడా తత్కాల్ బుకింగ్ సమయంలోనే సమస్య తలెత్తింది. తరచూ ఇలాంటి సమస్యల కారణంగా ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

# ఎర్రోళ్లను వెంటనే విడుదల చేయాలి

**- ఇంట్లోకి చొరబడి ఎందుకు అరెస్ట్ చేశారు**
**- బిఆర్ఎస్ నేతలు పల్లె, కేతిరెడ్డిల విమర్శ**

హైదరాబాద్,ప్రజాభూమి



విద్యార్థి ఉద్యమ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను బీఆర్ఎస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ప్రజల కోసం పనిచేసే వారి ఇళ్లల్లోకి పోలీసులే దొంగల్లా చొరబడి అరెస్టులు చేయడమా? అని ఆయన ప్రశ్నించారు. సమయం, సందర్భం లేకుండా.. ఎప్పుడంటే ఎప్పుడు అరెస్టులు చేయడం ఏంటని నిలదీశారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం నిజాయితీ, నిబద్ధతతో కొట్లాడినవాడు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆరాటపడే యోధుడు అని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సబ్బండ వర్గాలకు చేసిన వంచనను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం ఏంటని, అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు రవి కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో అర్ధరాత్రి, అపరాత్రి, తెల్లవారకముందే అరెస్టులు చేయడం ఏందీ? అని ప్రశ్నించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ ఏమైనా బందిపోటా? ఉగ్రవాదా? గజదొంగనా? అని నిలదీశారు. ప్రశ్నించే గొంతులను అరెస్టు చేయడమే ప్రజా పాలననా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించడం ఈ ప్రభుత్వంలో లేనట్టు కనిపిస్తుంది? నిజంగా నేరం చేసి ఉంటే ముందుగా నోటీసులు ఇవ్వండి? అరెస్టు చేయాలంటే అరెస్ట్ వారెంట్ చూయించండి? ఇవేమి లేకుండా ఉగ్రవాది లెక్క తెల్లవారకముందే ఇంటికి వచ్చి పట్టుకెళ్ళడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ప్రజాస్వామ్యక వాదులందరూ ఖండించాల్సిన అరెస్ట్ ఇది కేతిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇచ్చిన హామీలు అమలు చేస్తేలేవని ప్రజల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడము ప్రజా పాలనలో కామన్ అయిపోయింది. అరెస్టులతో బెదిరింపులతో ప్రశ్నించే గొంతులను నొక్కలేరు ఇది ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంలో అన్యాయం జరిగితే ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, బ్లాక్‌మెయిల్ దందాలు రాష్ట్రంలో శరమాములైపోయాయి. తస్మాత్ జాగ్రత్తగా ఉండాల్సిన సమయం. ఈ సమయములో ప్రజలంతా ఏకధాటిపై ఉండి అన్యాయం ఎదిరించాల్సిందే. న్యాయం కోసం పోరాడాల్సిందే. ఆ పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు, అరెస్టులు, గొంతు నొక్కడాలు ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. అక్రమ అరెస్టులకు భయపడేది లేదు ప్రజల పక్షాన నిలబడతాం.. నిలదీస్తాం.. కొట్లాడుతాం. అరెస్టు చేసిన డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాసులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాని కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్‌కు సోఫా పంపాల్సిందే

**- ఎక్స్ వేదికగా అంబటి సెటైర్లు**



గుంటూరు,ప్రజాభూమి

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలపై తరచూ విమర్శలు చేసే వైసీపీ నేత అంబటి రాంబాబు ఈసారి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సినీ ప్రముఖులు ఆయనతో భేటీ అయిన టైంలో ఓ సెటైరిక్ పోస్టు పెట్టారు. ఎక్స్ వేదికగా పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందేనంటూ రాసుకొచ్చారు. పుష్ప-2లో 'సోఫా' సీన్స్ ఉంటాయి. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, తనకు అనుకూలంగా పని చేసే వాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో భారీ స్థాయిలో డబ్బు ఉంచి పంపిస్తుంటారు. అదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావించారు. అంటే డబ్బులు ఇస్తే సినిమా ఇండస్ట్రీ సమస్యలు పరిష్కరిస్తామంటూ అర్థం వచ్చేలా ఆయన ఈ ట్వీట్ చేశారు. సంధ్య థియేటర్ కేసులో మొదటి నుంచి అల్లు అర్జున్‌ను వైసీపీ వెనకేసుకొచ్చింది. అల్లు అర్జున్‌ను అనవసరంగా రేవంత్ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆరోపించింది. ఇందులో ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పాత్ర ఉందని విమర్శలు కూడా చేసింది.

## అల్పపీడనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షం



హైదరాబాద్,ప్రజాభూమి

అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తరువర్షం కురిసింది. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని సికింద్రాబాద్, తిరుమలగిరి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బోరబండ, కూకట్‌పల్లి, బాచుపల్లి, తార్నాక, కోఠి, నాంపల్లి, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షానికి జనం తడిసి ముద్దయ్యారు. వర్షానికి తోడు చలి తీవ్రత కూడా పెరగడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతన్నారు.

## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సింధు దంపతులు



తిరుమల,ప్రజాభూమి

భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు తిరుపతిలోని తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవలే సింధు వివాహం హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయితో ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెళ్లి తర్వాత కొత్త దపంతులు అమ్మవారి ఆశీస్సుల కోసం తిరుమతి వచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి సింధు-దత్త సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. పెళ్లి తర్వాత అమ్మ ఆశీస్సుల కోసం వచ్చినట్లు సింధు తెలిపారు.

# విద్యుత్ ఛార్జీల పాపం జగన్‌దే

**- జెన్‌కోను సర్వనాశనం చేసారు**
**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి**

అమరావతి,ప్రజాభూమి



మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (ఏపీ జెన్‌కో) సర్వనాశనం అయ్యిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై జగన్ ధర్నాకు పిలుపునిచ్చారని ఆయన విమర్శించారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ రెడ్డిదే అని, సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయని ఆయన ఎద్దేవా చేశారు. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ ఈఆర్సీని కోరారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. 'తుగ్లక్ చర్యల్లో వైఎస్ జగన్ మరో మైలు రాయి దాటారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాకు పిలుపునిచ్చారు. ట్రూ అప్ చార్జీల భారం కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డిదే. సీఎంగా జగన్ చేసిన పాపాలే ప్రజలకు శాపాలుగా మారాయి. పీపీఏల రద్దు, సోలార్, విండ్ పెట్టుబడిదారులను బెదిరించి విద్యుత్ లోటుకు కారణం అయ్యారు. జగన్ హయాంలోనే ఏపీ జెన్కో సర్వనాశనం అయ్యింది. రెండేళ్ల క్రితమే విద్యుత్ చార్జీలు పెంచాలని జగన్ ఈఆర్సీని కోరారు. నేడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. జగన్ హయాంలోనే వసూళ్లకు డిస్కంలు అనుమతి కోరాయి. వాయిదా వేస్తూ కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారు' అని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# కండిషన్ బెయిల్‌పై ఉంటూ ప్రెస్‌మీట్లా

**- పట్నం బెయిల్ రద్దును కోరుతాం**
**- ఐజీ సత్యనారాయణ అభ్యంతరం**

వికారాబాద్,ప్రజాభూమి

కండిషనల్ బెయిల్‌పై ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, భారాస నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టడంపై ఐజీ సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి సీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఐజీ సత్యనారాయణ మాట్లాడారు. విచారణను ప్రభావితం చేసే విధంగా నరేందర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టడం సరైంది కాదన్నారు. అ విషయంలో బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరతామని ఐజీ చెప్పారు. 'లగచర్లలో 230 మంది పోలీసులతో బందోబస్తుగా ఏర్పాటు చేశాం. సురేష్ పథకం ప్రకారమే కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లాడు. పోలీస్ నిఘా వైఫల్యం అనడం సరికాదు. ఫార్మా భూసేకరణ విషయంలో నరేందర్ రెడ్డిని అరెస్టు చేయలేదు. కలెక్టర్‌పై దాడి కేసులోనే అరెస్టు చేశాం. ఈ కేసులో ఎవరినీ కొట్టలేదు. అనుమానితులను మూడు విడతల్లో అదుపులోకి తీసుకున్నాం.

. ఘటనతో సంబంధం లేని వారిని వదిలేశాం. ప్రెస్‌మీట్‌లో అవాస్తవాలు చెప్పడం మానేయాలి. ఏ ప్రభుత్వం కూడా రైతులకు బేడీలు వేయమని చెప్పదు. సురేష్ వాయిస్ రికార్డు మా దగ్గర ఉంది. అతనే మొత్తం ఎ÷-లాన్ చేసింది. సమయం వచ్చినప్పుడు బయటపెడతాం. పట్నం నరేందర్ రెడ్డి ఫోన్ పాస్‌వర్డ్ చెప్పడం లేదు. నరేందర్ రెడ్డి, సురేష్.. విచారణకు సహకరించడం లేదు' అని ఐజీ తెలిపారు.

## సినిమా వాళ్ళు బెదరించే ప్రయత్నం

**- సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు**



హైదరాబాద్,ప్రజాభూమి

సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

## మణిపూర్‌లో మరోసారి కాల్పుల ఘటనలు



ఇంఫాల్,ప్రజాభూమి

మణిపూర్‌లో మరోసారి కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని పలు చోట్ల కాల్పులు జరిగాయి. యెంగాంగ్‌పోక్పి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇంఫాల్ ఈస్ట్ మరియు కాంగ్‌పోక్పీ జిల్లాలోని తమ్నాపోక్పి గ్రామం, ఉయోక్ చింగ్‌లో వరుసగా ఘటనలు జరిగాయి. మంగళవారం రాత్రి నుండి సాయుధ గ్రూపుల మధ్య బాంబుదాడులతో పాటు భారీ ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీసులు తెలిపారు. క్రిస్మస్ పండుగ రోజైన బుధవారం కూడా సగోల్‌మాంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సినం గ్రామంలో కాల్పులు జరిగాయని అన్నారు. ఉద్దేశపూర్వక కాల్పుల కారణంగానే ఈ రెండు ఘటనలు జరిగి ఉండవచ్చని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. అయితే ఏగ్రూపుల మధ్య కాల్పులు జరిగాయనే అంశంపై స్పష్టత లేదని పేర్కొన్నారు. దర్యాప్తు జరుగుతోందని అన్నారు.

## ఆటో నుంచి జారిపడి విద్యార్థి మృతి

విజయనగరం,ప్రజాభూమి

ఆటో నుంచి జారిపడి విద్యార్థి మృతి చెందిన ఘటన విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మెట్టపల్లి సమీపంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు .. చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామానికి చెందిన గురాన ఈశ్వరరావు, గౌరి దంపతుల కుమారుడు భార్గవసాయి (10) చీపురుపల్లిలోని ప్రయివేటు పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. భార్గవసాయి మెట్టపల్లి నుంచి పాఠశాలకు ఆటోలో గురువారం ఉదయం బయలుదేరారు. మెట్టపల్లి, అలజంగి మధ్య మలుపు వద్ద ప్రమాదవశాత్తూ ఆటో నుంచి విద్యార్థి జారిపడ్డాడు. అదే ఆటో చక్రం బాలుడి తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి సిహెచ్‌సికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ రమణ తెలిపారు.

# కూటమి తప్పుడు ప్రచారం వల్లే ఓడాం

**- జైల్లో పెట్టుకుంటావా పెట్టుకో...చూసుకుంటాం**
**- పార్టీ సమావేశంలో మాజీమంత్రి రోజా సవాల్**

నగరి,ప్రజాభూమి:




ఎన్నికల్లో తప్పులు చేసి మనం ఓడిపోలేదు.. కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం వల్ల ఓడిపోయాం అని మాజీమంత్రి, నటి రోజా అన్నారు. ఈసారి కచ్చితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని పార్టీ శ్రేణులకు ఆమె ధైర్యం చెప్పారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఆర్కే రోజా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం నగరిలో జరిగిన వైఎస్సార్ సిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఏపీ సిఎం చంద్రబాబునుద్దేశించి 'జైల్లో పెడతావా..? పెట్టుకో.. కేసులు పెడతావా? పెట్టుకో.. ఉద్యోగాలు తీసేస్తావా తీసేసెయ్..! ' అని సవాల్ విసిరారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది.. వడ్డీతో సహా తిరిగి ఇస్తామని' ఆమె కూటమి ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డ కార్యకర్తల పేర్లను గుడ్ బుక్‌లో రాసి పెట్టుకుంటాం.. వారిని గుర్తుపెట్టుకుంటామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులందరూ ఎగిరెగిరి పడ్డారు.. మన ప్రభుత్వాన్ని దించేంతవరకు ఉద్యోగులందరూ కంకణం కట్టుకొని పనిచేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో వారే నరకయాతన అనుభవిస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు, చంద్రబాబుకు, లోకేష్ కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. ఏపీ యువతకు ఉద్యోగాలు రాలేదు రోజా ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆమె.. మనం తప్పులు చేసి ఓడిపోలేదు.. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ఆలీబాబా ఆరడజను దొంగల్లా మారిందని విమర్శించారు. ఏపీ ప్రజలకు నరకం అంటే ఎంటో కూటమి ప్రభుత్వం చూపిస్తుందన్నారు.. జగన్‌ను ఓడించి తప్పుచేశామని ప్రజలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.. పశ్చాత్తాప పడుతున్నారని వ్యాఖ్యానించారు.. సంపద సృష్టిస్తా అని చెప్పిన చంద్రబాబు అప్పుల మీద అప్పులు సృష్టిస్తున్నారు? ఎన్నికల ప్రచారంలో పచ్చ చొక్కాలు వేసుకుని, పచ్చ చీరలు కట్టుకుని నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ టిడిపి నేతలు అబద్ధాలు చెప్పారని ఆమె మండిపడ్డారు. జగన్ బిజినెస్ మాన్ గా, పార్టీ అధినేతగా, ఫ్యామిలీ మెన్ గా సక్సెస్ అయిన వ్యక్తి అని ఆమె అభివర్ణించారు. మరోవైపు పార్టీ కీలక నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్దేశించి మన పార్టీలోని కొందరు చేసిన దిగజారుడు రాజకీయాల వల్ల ఎప్పుడూ అత్యధిక స్థానాలు గెలిచే జిల్లాలో ఈసారి గెలవలేకపోయామన్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా భుమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పంతో సహా 14 స్థానాలను గెలుస్తామని రోజా ధీమా వ్యక్తం చేశారు.

# దర్యాప్తు సంస్థలను బలోపేతం చేయాలి!

హైదరాబాద్, ప్రజాభూమి :

కేంద్ర దర్యాప్తు సంస్థలు సిబిఐ, ఇడిలను బలోపేతం చేయడంతో పాటు నిజాయితీగా పనిచేసే సంస్థలుగా తీర్చిదిద్దాల్సి ఉంది. మెరికలైన అధికారులను వీటికి కేటాయించాలి. ఎలాంటి కేసునైనా ఛేదించి ఫలితం చూపేలా తయారు చేయాలి. దేశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చాల్సి అవసరం ఉంది. కానీ ఇప్పుడు రాజకీయ పార్టీలకు ఇడి, సిబిఐలు అంటే భయం లేకుండా పోయాయి. వీటి సమర్థతపై ఉన్న అనుమానాలే దీనికి కారణమని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ విషయంలో మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాల్సి ఉంది. కేవలం రాజకీయ కక్ష తీర్చుకునేందుకు వీటిని ఉపయోగి స్తున్నారన్న ఆరోపణల నుంచి బయటపడాలి. ఇప్పటివరకు ఏ ఒక్క కేసులోనూ నిగ్గు తేల్చిన దాఖలాలు లేవు. మద్యం కేసు కావచ్చు..ఇతర అవినీతి కేసులు కావచ్చు..ఏవీ ముందకు సాగడం లేదు. అంతెందుకు వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును ఆరేళ్లయినా నిగ్గు తేల్చలేదు. అందుకే దర్యాప్తు సంస్థల ప్రతిష్టను పెంచేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఇకపోతే ఢిల్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ విమర్శలకు పదను పెడుతున్నారు. బిజెపికి కేజ్రీవాల్ సవాళ్లు విసురుతున్నారు. ఇదే క్రమంలో ఢిల్లీ సిఎం అతిషిపైనా కేసులు తప్పకపోవచ్చన్న ప్రకటన చేశారు. బిజెపి కేసులతో లొంగదీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. నిజానికి బిజెపి ముందు ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు తప్ప మరో ఎన్నిక లేదని చెప్పాలి. ఢిల్లీలో మరోమారు అధికారం కోసం కేజ్రీవాల్ చెమటోడుస్తున్నారు. అయితే గతంతో పోలిస్తే అంత సులభంగా విజయం దక్కక పోవచ్చు. ఆప్‌కు చెందిన అనేకులు పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్, కెసిఆర్ విషయంలో మాత్రం బిజెపి ఎందుకనో వెనకడుగు వేసింది. ఈ ఇద్దరిపైనా అవినీతి ఆరోపణలు చేసినా, పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటికీ బిఆర్ఎస్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారం ఉంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టడంతో పాటు, తెలంగాణలో ఓ ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని బిజెపి గుర్తించివుంటుంది. అందుకే బిఆర్ఎస్ అవినీతిపై మాట్లాడినా పెద్దగా పట్టించుకోవడం లేదు. కవిత విసయంలో కూడా కేసు పెద్దగా బలంగా లేదన్న వాదనలు ఉన్నాయి. ఈ కేసులో కేజ్రీవాల్, కవితలు ఇద్దరూ బెయిల్‌పై బయలకు వచ్చారు. అందుకే గత కెస్ ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయడంలేదని అంటున్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలో విపక్షాలపై అదేపనిగా కేసులు పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చింది. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోందని ఇండియా కూటమి బాహాటంగానే విమర్శిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగ పరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీలో ఆందోళన చెందుతున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్







సోరెన్‌ను కేసుల్లో ఇరికించినా ఆయన మళ్లీ అధికారం చేపట్టగలిగారు. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడిని ఉపయోగించి కేసులు పెడుతున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రీవాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించే వారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయినా, భయ పడుతున్నారంటే ఇతర దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కార ణం. ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది. దర్యాప్తు సంస్థలకు స్వయం ప్రతిపత్తి మాత్రమే దీనికి పరిష్కారం. ఇలా చేయడం వల్ల నిజంగానే తప్పులు చేసిన వారి భరతం పట్టవచ్చు.

# కామారెడ్డి జిల్లాలో కలకలం

- ముగ్గురు పోలీస్ సిబ్బంది అనుమానాస్పద మృతి
- చెరువులో మృదేహాల గుర్తింపు..ముమ్మర దర్యాప్తు

కామారెడ్డి,ప్రజాభూమి:

పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ముగ్గురు సిబ్బంది అదృశ్యం కాగా ఇద్దరు చెరువులో విగతజీవులుగా కనిపించారు. ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత ఎస్సై మృతదేహం లభ్యమైంది. గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనే దానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు. అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్ఛాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

## జొమాటో బాయ్‌ను నిలదీసిన సుమిత్ హర్దియా

- దీపావళి రోజు రాముని వస్త్రాధరణలో డెలివరీ చేస్తారా..?



న్యూఢిల్లీ, ప్రజాభూమి

దీపావళి రోజున రాముని వేషంలో వస్తారా?.. ఇది శాంటా క్లాజ్ వేషధారణలో ఉన్న ఓ ఫుడ్ డెలివరీ బాయ్‌కి ఎదురైన ప్రశ్న. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో.. క్రిస్మస్ కావడంతో శాంటా క్లాజ్ దుస్తులు వేసుకున్న ఓ జొమాటో డెలివరీ బాయ్ వినియోగధారులకు ఫుడ్ సప్లయ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హిందూ జాగరన్ మంచ్ ఇండోర్ అధ్యక్షుడు సుమిత్ హర్దియా అతడిని అడ్డుకున్నారు. మీరు శాంటా క్లాజ్‌లా దుస్తులు ధరించి ఆర్డర్‌ని డెలివరి చేస్తున్నారా అని ప్రశ్నించాడు. దీంతా ఆ ఏజెంట్ అవునని చెప్పాడు. ఇలాగే దీపావళి పండుగ నాడు ఎప్పుడైనా రాముని వేశం వేసుకుని ప్రజల ఇండ్లకు వెళ్లారా అని నిలదీశారు. లేదని, కానీ ఇప్పుడు మాత్రం కంపెనీ ఆదేశాలతోనే ఈ దుస్తులు ధరించాలని, ప్రజలకు సందేశం ఇవ్వాలని చెప్పిందని డెలివరీ బదులిచ్చారు. అనంతరం ఆ దుస్తులను అతడు విప్పేశాడు. మనం హిందువులం. ఇలాంటి దుస్తులు వేసుకుని పిల్లలకు ఏం సందేశం ఇస్తున్నామని సుమిత్ ప్రశ్నించారు. అలాంటి సందేశం ఏదైనా ఇవ్వాలనుకుంటే శాంటాక్లాస్ దుస్తులు వేసుకోవడం తప్పనిసరా అన్నారు. అలాంటప్పుడు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజావ్‌లా కూడా దుస్తులు ధరించాలని తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నది.

## హిమాచాల్, కాశ్మీర్‌లపై మందుదుప్పటి

- మంచు కారణంగా జాతీయ రహదారుల మూసివేత
- ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగిన చలిగాలులు

న్యూఢిల్లీ ప్రజాభూమి:

హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, ఉత్తరాఖండ్‌లపై దట్టమైన మంచు దుప్పటి పరుచుకుంది. దట్టమైన మంచుతో పలు జాతీయ రహదారులను మూసివేసినట్లు అధికారులు ప్రకటించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులతో పాటు సుమారు 266 రహదారులు మూసివేయబడ్డాయి. మూసివేసిన 266 రహదారుల్లో సిమ్లాలో 123, లాహౌల్‌లో 36, స్పితి, కులులో 25 ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడిందని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ విభాగం (ఐఎండి) 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది. దట్టమైన పొగమంచు ఉండే అవకాశం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వారాంతంలో వర్షం, మంచు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ హిమపాతం కురిసింది. త్యుని-చక్రతా-ముస్సోరి జాతీయ రహదారిపై 30 కి.మీ మేర ట్రాఫిక్ నిలిచిపో యింది. రాష్ట్రంలోని ధరణాధర్-కోటి కనసర్ రహదారి పై భారీ మంచుతో ఢిల్లీ నుండి వచ్చిన ఇద్దరు పర్యాట కులు చిక్కుకుపోయారని స్థానిక మీడియా తెలిపింది. ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల్లోనూ దట్టమైన మంచు కమ్మేసింది. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత మైనస్ 7 డిగ్రీల సెల్సియస్ కు పడిపోయింది. ఇకపోతే చలి తీవ్రతతో ఉత్తర భారతం గజగజలాడుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. జలాశయాలు గడ్డకట్టుకుపోయా యి. నీటి



సరఫరా గొట్టాల్లో నీరు గడ్డకట్టేస్తోంది. శ్రీనగర్‌లో మైనస్ 7.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రెండ్రోజుల్లో ఇది మరో 2-3 డిగ్రీల వరకు తగ్గిపోతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. కశ్మీర్‌లో అత్యంత చల్లగా ఉండే 40 రోజుల కాలం ఈ నెల 21న ప్రారంభమైంది. అప్పటి నుంచి కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా ఉంటున్నాయి. అమర్‌నాథ్ యాత్రకు బేస్‌క్యాంపు అయిన పహల్గామ్‌లో మైనస్ 8.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాలను దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. పశ్చిమ రాజస్థాన్‌లోని పలు ప్రాంతాలకు అత్యంత చల్లని రోజుగా బుధవారం నిలిచిపోయింది. పంజాబ్, హరియాణాల్లోనూ శీతల గాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దిల్లీని పొగమంచు కప్పేసింది. దిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున 9.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంచు దట్టంగా కురుస్తూ.. 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. వాయు నాణ్యతా సూచీ (ఏక్యూఐ) 334గా నమోదైంది.

# కేడర్‌ను కాపాడుకునే యత్నం

- కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందన్న ప్రచారం
- కొత్త ఎత్తులతో ప్రజల్లోకి వెళ్లేలా వైకాపా అడుగులు

అమరావతి,ప్రజాభూమి



ఆంధ్రప్రదేశ్‌లో ఆరు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో వైఎస్ ఆర్‌సీపీ ఘోరంగా పరాజయం పాలయ్యాక ఇప్పుడు మళ్లీ తమదే అధికారం అంటూ..ఆ పార్టీ నేతలు బల్లగుద్ది చెబుతున్నారు. పార్టీ అధినేత కూడా కూటమి ప్రభుత్వానికి కాలం చెల్లిందని విమర్శలు చేస్తున్నారు. ఆరునెలల్లోనే ప్రభుత్వం అప్రతిష్టను మూటకట్టు కుందని, అన్నిరంగాల్లోనూ విఫలంఅయ్యిందని విమర్శలుచేస్తోంది. జనవరి నుంచి నియోజకవర్గాల బాట పట్టాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించుకున్నారు. దీనికి తగ్గట్టుగానే కేడర్, లీడర్‌లను సమాయత్తం చేసేందుకు అదిగో ఎన్నికలు అన్నట్టు ప్రచారం చేస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఉంది. దీనిపై జేపీసీ స్టడీ చేస్తోంది. అది వచ్చే పార్లమెంట్ సమావేశాలకు ఆమోదం పొందుతుంది. అది అమోదం పొంది అమల్లోకి వస్తే మాత్రం 2027లోనే ఎన్నికలు వస్తాయని వైసీపీ చెబుతోంది. అధినేత నుంచి గల్లీ లీడర్ వరకు అంతా అదే ప్రచారం చేస్తున్నారు. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన షాక్ నుంచి ఇంకా చాలా మంది వైసీపీ నేతలు తేరుకోలేక పోతున్నారు. అలాంటి తీర్పు ఎలా ఇచ్చారనే మధనపడుతున్నారు. మరికొందరు కూటమి పార్టీల్లో ఏదో పార్టీలో చేరిపోవాలనే ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ఆ పని చేశారు కూడా. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్చార్జ్‌లు లేకపోవడంతో ఎవరితో నడవాలో తెలియని పరిస్థితిలో కేడర్ ఉంది. ఇలాంటి స్థితిని హ్యాండిల్ చేయలేకుంటే పార్టీకి భారీగా డ్యామేజ్ తప్పదని గ్రహించిన వైసీపీ ఇదిగో ఎన్నికలు అంటూ ప్రచారం చేస్తోంది. ఒక వేళ 2027లో ఎన్నికలు జరిగితే ఇంకా మూడేళ్లే నాలుగేళ్లే ఉందని నేతలంతా జనంలో ఉంటారని వైసీపీ ప్లాన్. కేడర్‌లో కూడా ఉత్సాహం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాలతో దేశ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని అందుకున్న ఆ పార్టీ ఐదేళ్లు తిరిగే సరికి 11 స్థానాలకు పరిమితం అయింది. ఈ షాక్‌లో ఉన్న కేడర్‌ను, పక్క పార్టీల వైపు చూస్తున్న లీడర్‌ను తమతో ఉంచుకునేందుకు ఎన్నికల పాట అందుకుంది. జమిలీ ఎన్నికలు 2027లోనే వస్తాయని అప్పటి కూటమిపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటుందని నూరి పోస్తోంది. దీన్నే జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పగ్గాలు చేపట్టి ఆరు నెలలు అవుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తూ వస్తోంది. మరోవైపు పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు తిప్పుకునేందుకు పాట్లు పడుతోంది. అమరావతిని పట్టాలు ఎక్కిస్తోంది. హామీల అమలు విషయంలో మాత్రం కాస్త తడబాటు ఉంది. దీన్నే వైసీపీ తమకు అనుకూలంగా మార్చుకుంటోంది . ప్రజల్లో వ్యతిరేకత మరింతగా పెంచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మధ్య కాలంలోనే రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సరిగా జరగడం లేదని ధర్నాలు చేపట్టింది. విద్యుత్ ఛార్జీలపై కూడా నిరసనలు చేసేందుకు సిద్ధమైంది. ఇలా వివిధ సమస్యలు ప్రజల్లోకి తీసుకెళ్తూనే... గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నగదు బదిలీ పథకాలను గుర్తు చేస్తోంది. ఇప్పుడు వాటిని కూటమి ప్రభుత్వం ఆపేసిందన్న ప్రచారానికి తెరతీసింది. అందుకే అప్పట్లో జగన్ ఉండి ఉంటే అనే ప్రచారం తీసుకొచ్చింది. అది పెద్దగా వర్కౌట్ కాలేదు. నియోజకవర్గాల పునర్విభజన కంటే ముందే ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తే పార్టీ మారే వారి ఆలోచన కూడా మార్చవచ్చని చెబుతున్నారు. కూటమి హౌస్‌ఫుల్ అయినందున వైసీపీ నుంచి దూకేందుకు సిద్ధంగా ఉన్న వాళ్లు తగ్గుతారని ప్లాన్. ఇలా నలువైపులా ఆలోచించిన వైసీపీ 2027లోనే ఎన్నికలు రాబోతున్నాయని కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ప్రచారం చేస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రచారం ఎంపీలు, కింది స్థాయి నాయకులు మాత్రమే చేస్తూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా అధ్యక్షుడు జగన్ అందుకున్నారు. పులివెందులలో పర్యటించిన జగన్ 2027లో ఎన్నికలు వస్తాయని వైసీపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అమలు చేయలేదని హామీలు ఇచ్చిన ఇప్పుడు ప్రజల వ్యతిరేకత ఎదుర్కొంటున్న చంద్రబాబు సర్కారుకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన కడప నేతలు, కార్పొరేటర్లు, కీలక నేతలతో సమావేశమయ్యారు. జిల్లా, రాష్ట్ర రాజకీయాలు, పార్టీ బలోపేతంపై చర్చించారు. కష్టాలు శాశ్వతం కావని.. పార్టీని అంటిపెట్టుకున్న వాళ్లకు భవిష్యత్‌లో గుర్తింపు ఉంటుందని జగన్ అన్నారు. ఇలాంటి టైంలో వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని నేతలకు సూచించారు. దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేశామని అన్నారు. కేవలం అబద్దాలు చేప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో కూర్చున్నా మన్నారు జగన్. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారని గత ప్రభుత్వంతో ఈ ప్రభుత్వం పని తీరును పోల్చి చూస్తారని అన్నారు. 2027లో జరిగే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# టిక్కెట్ల రేట్ల పెంపు సామాన్యులపై భారం కాదా?

- వేలకోట్లు ఆర్జించే సినిమాల కోసం ప్రజలపై భారమా
- సందేశాత్మక సినిమాలను విస్మరించిన చిత్రరంగం
- చిత్రపరిశ్రమ తీరుపై మండిపడ్డ నారాయణ

అమరావతి,ప్రజాభూమి:

సాధారణంగా ప్రయోజనాత్మమైన సినిమాలు తీస్తే ప్రజలు ఆదరిస్తారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. మధ్యమధ్యలో మంచి సందేశాత్మక సినిమాలైనా ఒకోసారి ఆడకపోవడం కారణంగా నష్టాలు రావడంతో నిర్మాతలు ముందుకు రావడంలేదని నారాయణ అన్నారు. వేలకోట్లు లాభాలు ఆర్జించే సినిమాలకు టికెట్లు రేట్లు పెంచి సామాన్యులను గుల్ల చేయడాన్ని నారాయణ తప్పుపట్టారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. కొందరు నిర్మాతలు వందల కోట్లతో చిత్రాలు నిర్మించి, అధికంగా వసూలు చేసే నిమిత్తం ప్రేక్షకులపై భారం వేస్తున్నారని తెలిపారు. ఆ క్రమంలో బ్లాక్‌లో టికెట్లు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అదే విధంగా ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహాలు పొందుతూ కూడా ప్రభుత్వం అనుమతితోనే టికెట్ల ధరలు పెంచడానికి



ప్రయత్నిస్తూ ఉంటారన్నారు. ఒకవైపు వేయి కోట్ల పెట్టుబడి పెట్టి రెండు వేల కోట్ల వసూళ్ళతో విజయం సాధించామని గర్వంతో ప్రకటించుకొనే ఈ భారీ చిత్ర నిర్మాతలకు అసలు ప్రాథమికంగా ప్రభుత్వాలు సహాయం చేయడమేమిటి అని ప్రశ్నించారు. సందేశాత్మక చిత్రాలకు కొంతైనా సహాయం చేయకుండా మొండి చేయి చూపిస్తున్నారని విమర్శించారు. నేర ప్రవృత్తి, హింసాయుత ఇతివృత్తం, అసభ్య వ్యంగ్యార్థ సంభాషణలు కలిగిన సినిమాలను ప్రభుత్వాలెందుకు ప్రోత్సహించాలని నిలదీశారు. భారీ చిత్రాల సినిమా హీరోలు.. సినిమా విడుదల సమయంలో రోడ్ షో చేస్తే తొక్కిసలాట జరగొచ్చు ముందుగా గ్రహించి రోడ్ షో చేయకుండా ఉండేందుకు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం నిరోధించలేక పోయిందని విమర్శించారు. ఎర్రచందన అక్రమ రవాణాలు, వాటి విక్రయం అనేవి పూర్తి చట్టవిరుద్ధమైన చర్యలని తెలిసీ.. వాటిని కథా వస్తువుగా గ్రహించి, దాని చుట్టూతా యువతని మాయచేసి ఆకర్షించే సంభాషణలు, పాటలు, సీన్‌లు, డాన్సులు, అల్లర్లు చేస్తున్నారని మండిపడ్డారు. సాంఘిక బాధ్యతను పక్కనబెట్టి కేవలం ధనార్జనే పరమావధిగా వ్యాపారాలు చేసే బడా నిర్మాతలను ప్రభుత్వాలే టికిట్ ధరల రూపంలో ప్రోత్సహించడం తీవ్రంగా చర్చ చేయాల్సిన విషయమన్నారు. చిత్రంలోని పాటలకున్న సాహిత్యం వాటిని అభినయించే తీరును స్వయానా హీరోయిన్ రష్మికయే ప్రశ్నించిందన్నారు. నిర్మాత వత్తిడి కారణంగా తప్పని స్థితిలో చేశానని అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. పుష్ప హీరోయిన్ ఆవేదన ప్రభుత్వానికి ఆదర్శం కావాలన్నారు. కళారంగం లక్ష్మణ రేఖను దాటకూడదని చెప్పుకొచ్చారు. అదే విధంగా భారీగా ఖర్చు చేసి అనైతిక సినిమాలు తీసి వేలకోట్లు లాభాలార్జిస్తు రాయతీలు కోసం పైరవీలు, ప్రజల మీద భారం పడేట్లు ప్రభుత్వం పాల్పడకూడదని హితవుపలికారు. ఈ నేపథ్యంలో 'ప్రభుత్వానికి సినిమా నాయత్వానికి, దానికి సారథ్యం వహిస్తున్న దిల్ రాజు మధ్య జరుగనున్న చర్చలలో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున మేం కోరేదేమంటే. కథా ఇతివృత్తం, సాంఘిక బాధ్యత పోషణ, తెలుగు సమాజం, వాటి కళా విలువల సంరక్షణ వంటి ప్రధాన లక్షణాల ఆధారంగా మాత్రమే ప్రభుత్వాలు ఇదమిద్ధమైన సినిమాను ప్రోత్సహించాలో లేదో నిర్ణయాలు తీసుకునే ఒక సమతూకతో కూడిన వ్యవస్థ కోసం ప్రభుత్వమే సంకల్పించాలి. అదే విధంగా సినిమా నిర్మాణ వ్యవస్థ, ప్రజలు, ప్రభుత్వాలు, పాలనాయంత్రాంగం అన్నీ వారి బాధ్యతలు సమర్థంగా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని అమలుచేయాలని నారాయణ కోరారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025
# పూర్తి షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్
- భారత అన్ని మ్యాచ్ లన్ని యూఏఈలోనే..
- లాహోర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పూర్తి షెడ్యూల్ విడుదల చేయబడింది. ఫిబ్రవరి 23న దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. టోర్నీలో తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో జరగనుంది. ఈ మ్యాచ్ కూడా దుబాయ్‌లో జరగనుంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు హైబ్రిడ్ మోడల్ కోసం యూఏఈని ఎంచుకుంది. అందువల్ల.. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను యూఏఈలో ఆడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. అయితే భారత జట్టు ఫైనల్‌కు చేరితే దుబాయ్‌లో ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా తొలి మ్యాచ్ పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 19న కరాచీలో జరగనుంది. ఆ తర్వాత భారత్, బంగ్లాదేశ్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 20న జరగనుంది. ఆఫ్ఘనిస్థాన్ తొలి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో.. ఈ మ్యాచ్ కరాచీలో జరగనుంది. ఫిబ్రవరి 22న ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య మ్యాచ్ జరగనుంది. టీమిండియా తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆ తర్వాత పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది. మార్చి 2న భారత్, న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరగనుంది. టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో మాత్రమే ఆడనుంది. చివరి మ్యాచ్ మార్చి 9న లాహోర్‌లో జరగనుంది. అయితే టీం ఇండియా ఫైనల్‌కు చేరితే మాత్రం దుబాయ్‌లో ఆడుతుంది. అదేవిధంగా టోర్నీ తొలి సెమీఫైనల్ దుబాయ్ వేదికగా జరగనుంది. రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. టీమిండియా లేదా పాకిస్థాన్ సెమీఫైనల్‌కు చేరుకున్న తర్వాత వేదికను మార్చవచ్చు.






# అనిల్ కుంబ్లే ఆల్‌టైమ్ రికార్డ్ బద్దలు కొట్టిన బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. మెల్ బోర్న్ క్రికెట్ స్టేడియంలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ స్పిన్నర్ అనిల్ కుంబ్లే ఆల్‌టైమ్ రికార్డ్‌ను బద్దలు కొట్టాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో బుమ్రా మూడు వికెట్లు తీసాడు. అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్ ధాటికి ఆరంభంలో బుమ్రా తడబడ్డాడు. అతని ధాటికి మూడేళ్ల తర్వాత టెస్ట్‌ల్లో సిక్సర్ సమర్పించుకున్నాడు. దాదాపు 4,483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ నమోదైంది. చివరిసారిగా 2021లో బుమ్రా సిక్సర్ ఇచ్చాడు. సామ్ కోన్‌స్టాస్ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి 6 ఓవర్లలోనే బుమ్రా 38 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత పుంజుకున్న బుమ్రా.. కీలక భాగస్వామ్యాలను విడదీసాడు. ఉస్మాన్ ఖవాజా(121 బంతుల్లో 6 ఫోర్లతో 57), ట్రావిస్ హెడ్(0), మిచెల్ మార్ష్(4)లను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ముఖ్యంగా ట్రావిస్ హెడ్(0)ను బుమ్రా డకౌట్ చేసిన విధానం ఈ సిరీస్‌కే హైలైట్‌గా నిలిచింది. స్టన్నింగ్ ఇన్ స్వింగర్‌తో ట్రావిస్ హెడ్‌ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆఫ్ సైడ్ వెళ్తుందని భావించిన ట్రావిస్ ఆ బంతి వదిలేయగా.. లోపలికి స్వింగ్ అయిన బంతి ఆఫ్ స్టంప్ బెయిల్స్‌ను కిందపడేసింది. మెల్ బోర్న్ క్రికెట్ స్టేడియంలో బుమ్రా తాజా మ్యాచ్‌తో కలుపుకొని మూడు టెస్ట్‌లు ఆడాడు. మొత్తం ఐదు ఇన్నింగ్స్‌ల్లో 18 వికెట్లు పడగొట్టాడు. అనిల్ కుంబ్లే మూడు టెస్ట్‌లు, 6 ఇన్నింగ్స్‌ల్లో 15 వికెట్లు తీసి టాప్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఆ తర్వాత రవిచంద్రన్ అశ్విన్(3 మ్యాచ్‌లు, 6 ఇన్నింగ్స్‌ల్లో 14), కపిల్ దేవ్(3 మ్యాచ్‌లు, 6 ఇన్నింగ్స్‌లు 14 వికెట్లు), ఉమేశ్ యాదవ్(3 మ్యాచ్‌లు, 6 ఇన్నింగ్స్‌లు 13 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ప్రస్తుతం ఈ జాబితాలో ఉన్న ఆటగాళ్లంతా భారత జట్టుకు దూరంగా ఉన్నారు. బుమ్రా ఈ రికార్డ్‌ను మరింత పదిలం చేసుకునే ఛాన్స్ ఉంది.

### జస్‌ప్రీత్ బుమ్రా స్టన్నింగ్ ఇన్ స్వింగర్..

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మరోసారి అసాధారణ బౌలింగ్‌తో చెలరేగాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్ బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో బుమ్రా మూడు వికెట్లతో రాణించాడు. ముఖ్యంగా ట్రావిస్ హెడ్(0)ను బుమ్రా డకౌట్ చేసిన విధానం ఈ సిరీస్‌కే హైలైట్‌గా నిలిచింది. గత మూడు మ్యాచ్‌ల్లో రెండు భారీ శతకాలతో పాటు ఓ హాఫ్ సెంచరీతో సత్తా చాటిన ట్రావిస్ హెడ్ తాజా మ్యాచ్‌లో బుమ్రా ధాటికి ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. బుమ్రా ఇన్‌స్వింగర్‌ను పసిగట్టలేకపోయిన ట్రావిస్ హెడ్ ఆ బంతిని వదిలేసి మూల్యం చెల్లించుకున్నాడు. ఈ స్టన్నింగ్ డెలివరీకి ట్రావిస్ హెడ్ బిత్తరపోయాడు. ప్రస్తుతం ఈ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 67వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని బుమ్రా లేట్ ఇన్‌స్వింగర్ వేయగా.. ట్రావిస్ హెడ్ ఆడకుండా వదిలేసాడు. బంతి ఆఫ్ సైడ్ వెళ్తుందని భావించాడు. కానీ లోపలికి స్వింగ్ అయిన బంతి ఆఫ్ స్టంప్ బెయిల్స్‌ను కిందపడేసింది. దాంతో ట్రావిస్ హెడ్ డకౌట్‌గా వెనుదిరిగాల్సి వచ్చింది. బంతి స్వింగ్ అవుతుందని ఏమాత్రం ఊహించని ట్రావిస్ హెడ్.. కాసేపు బిత్తరపోయాడు. అలా ఎలా ఔటయ్యాననే ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్ ధాటికి ఆరంభంలో బుమ్రా తడబడ్డాడు. అతని ధాటికి మూడేళ్ల తర్వాత టెస్ట్‌ల్లో సిక్సర్ సమర్పించుకున్నాడు. దాదాపు 4,483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ నమోదైంది. చివరిసారిగా 2021లో బుమ్రా సిక్సర్ ఇచ్చాడు. సామ్ కోన్‌స్టాస్ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి 6 ఓవర్లలోనే బుమ్రా 38 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత పుంజుకున్న బుమ్రా.. కీలక భాగస్వామ్యాలను విడదీసాడు.

# ముగిసిన తొలి రోజు ఆట..

## భారీ స్కోరు దిశగా ఆసీస్
## 6 వికెట్లకు 311 పరుగులు చేసిన ఆస్ట్రేలియా




ఎంసీజీ వేదికగా భారత్, ఆస్ట్రేలియా  జట్ల మధ్య ఆరంభమైన నాలుగో టెస్టు తొలి రోజ ఆట ముగిసింది. టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ కు దిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్ లో 86 ఓవర్లలో 6 వికెట్లకు 311 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ (68 బ్యాటింగ్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్), ప్యాట్ కమిన్స్ (8 బ్యాటింగ్‌బీ ఫోర్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జస్ ప్రీత్ బుమ్రా 3 వికెట్లతో మెరిశాడు. సుందర్, జడేజా, ఆకాశ్ దీప్ లకు తలా ఒక వికెట్ లభించింది. మార్నస్ లబుషేన్ (72బీ 7 ఫోర్లు) తొలి రోజు ఆటలో టాప్ స్కోరర్ గా నిలిచాడు. డెబ్యూ కుర్రాడు స్యామ్ కాన్ స్టాస్ (60బీ 6 ఫోర్లు, 2 సిక్సర్లు), ఉస్మాన్ ఖవాజ (57బీ 6 ఫోర్లు) అర్ధ సెంచరీలతో రాణించారు. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. 10వ ఓవర్ వరకు నెమ్మదిగా సాగిన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ఆ తర్వాత ఊపందుకుంది. కాన్ స్టాస్ ను తన భుజంతో కోహ్లీ బలంగా ఢీ కొట్టడంతో ఒక్కసారిగా గ్రౌండ్ లో వాతావరణం మారిపోయింది. అప్పటి వరకు ఒకలా ఆడుతున్న కాన్ స్టాస్ ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. బౌండరీల వర్షం కురిపించాడు. దాంతో ఆస్ట్రేలియా ఓవర్ కు 5కు పైగా పరుగులతో రన్స్ సాధించింది. ఒక దశలో ఆస్ట్రేలియా 19 ఓవర్లలోనే 89 పరుగులు చేసింది. దాంతో రోహిత్ శర్మ జడేజాను రంగంలోకి దించాడు. అర్ధ సెంచరీ చేసిన కాన్ స్టాస్ జడేజా బౌలింగ్ లో అవుటయ్యాడు. అనంతరం లబుషేన్, ఖవాజ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అర్ధ సెంచరీ అనంతరం ఖవాజా కూడా అవుటయ్యాడు. మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ లు కూడా రెచ్చిపోయి ఆడారు. వీరిద్దరు వేగంగా ఆడటంతో స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. సెంచరీ చేసేలా కనిపించిన లబుషేన్ భారీ షాట్ ఆడే క్రమంలో అవుటయ్యాడు. ఇక ఇక్కడి నుంచి భారత్ బౌన్స్ బ్యాక్ అయ్యింది. ఒక దశలో ఆస్ట్రేలియా 237/2తో నిలిచింది. అయితే లబుషేన్ అవుటయ్యాక వెంట వెంటనే వికెట్లు పడ్డాయి. ట్రావిస్ హెడ్ (0), మిచెల్ మార్ష్ (4) అలా వచ్చి ఇలా వెళ్లారు. అలెక్స్ క్యారీ (31) మంచి ఇన్నింగ్స్ ఆడాడు. అయితే క్యారీ అవుటయ్యాక కమిన్స్ తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ ఆటను ముగించాడు. అయినప్పటికీ మూడో సెషన్ లో భారత్ 4 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను కట్టడి చేసింది. అయితే ఆస్ట్రేలియా 135 పరుగులు సాధించింది. ఇక రెండో రోజు ఆటలో స్టీవ్ స్మిత్ కీలకం కానున్నాడు. అతడు నిలబడితే మాత్రం ఆసీస్ స్కోరు 400 దాటడం ఖాయం. ముఖ్యంగా వరల్డ్ క్లాస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ర్యాంప్ షాట్స్‌తో విరుచుకుపడ్డాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో ఒక్క సిక్స్ కూడా ఇవ్వని బుమ్రా.. సామ్ కోన్‌స్టాస్ రివర్స్ స్కూప్ షాట్స్ ధాటికి ఈ మ్యాచ్‌లో సమర్పించుకున్నాడు. దాదాపు 4,483 బంతుల తర్వాత బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ నమోదైంది. అటాకింగ్ గేమ్‌తో బుమ్రాను బ్యాక్ ఫుట్‌లో పెట్టిన సామ్ కోన్‌స్టాస్.. మిగతా బౌలర్లపై కూడా అదే రీతిలో విరుచుకుపడ్డాడు. దాంతో సహనం కోల్పోయిన విరాట్ కోహ్లీ.. ఈ 19 ఏళ్ల కుర్రాడిని కవ్వించే ప్రయత్నం చేశాడు. ఓవర్ మధ్యలో అతనికి ఎదురుగా నడిచిన కోహ్లీ.. సామ్ కోన్‌స్టాస్ భుజాన్ని బలంగా ఢీకొట్టాడు. ఆ తర్వాత అతనిపై నోరు పారేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా, అంపైర్లు జోక్యం చేసుకొని గొడవ జరగకుండా చూసుకున్నారు. కోహ్లీ కవ్వింపులకు సామ్ కోన్‌స్టాస్ బ్యాట్‌తోనే బదులిచ్చాడు. ఏ మాత్రం ఏకాగ్రత కోల్పోకుండా దూకుడుగా బ్యాటింగ్ చేశాడు. కోహ్లీ కవ్వింపుల తర్వాత బుమ్రా వేసిన 11వ ఓవర్‌లో కోన్‌స్టాస్ వరుసగా 4, 0, 2, 6, 4, 2 బాది 18 పరుగులు పిండుకున్నాడు. విరాట్ కోహ్లీ ఓవరాక్షన్ కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా బలయ్యాడు. 19 ఏళ్ల కుర్రాడి పట్ల కోహ్లీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోహ్లీపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మ్యాచ్ ఫీజులో కోతతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కూడా విధించవచ్చు. వరల్డ్ బెస్ట్ బ్యాటర్ అయిన కోహ్లీ.. అరంగేట్ర ప్లేయర్ ఆటను అభినందించాల్సింది పోయి.. కవ్వింపులకు పాల్పడటం సరికాదని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కోహ్లీ అభిమానులు మాత్రం అతనికి అండగా నిలుస్తున్నారు. 19 ఏళ్ల కుర్రాడైన ప్రత్యర్థి ఆటగాడేనని, జట్టు విజయం కోసం కొన్ని సార్లు మైండ్ గేమ్ కూడా ఆడాల్సి ఉంటుందని, కోహ్లీ అదే చేశాడని సమర్థిస్తున్నారు. ప్రస్తుతం ఈ గొడవకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

### మొదటి రోజు అర గంట పొడిగింపు..


మొదటి రోజు ఆటను అరగంట పాటు పొడిగించారు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్  లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా బాక్సింగ్ డే టెస్ట్ ఉదయం 5 గంటలకు ప్రారంభమైంది. నిర్ణీత 90 ఓవర్లు వేయాల్సి ఉండగా వేయలేదు. దీంతో 90 ఓవర్లు పూర్తి చేయడానికి అదనంగా 30 నిమిషాలు పొడిగించారు. 90 ఓవర్లు సమయానికి పూర్తి కానప్పుడు ఇది ప్రామాణిక పద్ధతి అని చెబుతున్నారు. వర్షం లేదా ఏదైనా ఇతర అంతరాయాలు ఏర్పడినప్పుడు కూడా మ్యాచ్ సమయాన్ని పొడిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగో టెస్ట్ మొదటి సెషన్ ఉదయం 5:00 గంటలకు ప్రారంభమై 7 గంటల వరకు కొనసాగుతోంది. 7 గంటల నుంచి 7:40 భోజన సమయం ఉంటుంది. రెండవ సెషన్ 7:40 గంటల నుంచి 9:40 వరకు ఉంటుంది. 9:40 నుంచి 10 గంటల వరకు టీ బ్రేక్ ఉంటుంది. మూడో సెషన్ 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతుంది.

# కోహ్లీ కాస్త అతి.. ఐసీసీ కఠిన చర్యలు!




కోహ్లీ కాస్త అతి చేసినట్లు కనిపించింది. మైదానంలో ఎప్పుడూ దూకుడుగా ఉంటూ ప్రత్యర్థులపై పైచేయి సాధించే కోహ్లీ.. ఈసారి మాత్రం తన చర్యకు చింతించినట్లు కనిపించింది. ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తున్న సమయంలో 10వ ఓవర్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. సిరాజ్, కాన్ స్టాస్ మధ్య మాటల యుద్ధం జరగ్గా.. ఆ ఓవర్ పూర్తి అయ్యాక విరాట్ కోహ్లీ దూకుడుగా వెళ్తూ స్యామ్ కాన్ స్టాస్ భుజాన్ని తన భుజంతో గుద్దాడు. ఈ సందర్భంగా ఇరువురు ప్లేయర్ల మధ్య మాటల తూటాలు కూడా పేలాయి. అయితే ఇక్కడి నుంచి కాన్ స్టాస్ విధ్వంసం మొదలైంది. అప్పటి వరకు నెమ్మదిగా ఆడుతున్న అతడు ఒక్కసారిగా టి20 మోడ్ లోకి వచ్చేశాడు. దొరికిన బంతిని దొరికినట్లు బౌండరీలు బాదాడు. ప్రస్తుతం బుమ్రా బౌలింగ్ లో భారీ షాట్స్ ఆడే సాహసం ఎవరూ చేయడం లేదు. కానీ, కాన్ స్టాస్ మాత్రం బుమ్రా బౌలింగ్ లో రెచ్చిపోయి ఆడాడు. ర్యాంప్ షాట్స్ తో బౌండరీలు బాదాడు. ఈ క్రమంలో ఒక సిక్సర్ కూడా బాదాడు. గత కొన్నేళ్లుగా బుమ్రా టెస్టుల్లో తన బౌలింగ్ లో సిక్సర్ ఇవ్వలేదు. అలాంటి బుమ్రా బౌలింగ్ ను 19 ఏళ్ల కాన్ స్టాస్ ఉతికి ఆరేశాడు. ఈ క్రమంలోనే అతడు 65 బంతుల్లోనే 60 పరుగులు చేశాడు. అతడి దెబ్బకు తొలి సెషన్ లో ఆస్ట్రేలియా ఓవర్ కు 6 పరుగుల చొప్పున పరుగులు సాధించింది. సిరాజ్, కోహ్లీ అనవసరంగా అతడిని గెలికి మరీ తన్నించుకున్నట్లు అయ్యింది. నీకిది అవసరమా కోహ్లీ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ కూడా పెడుతున్నారు. గతంలో కూడా కోహ్లీకి ఇలాంటి అనుభవమే ఎదురైంది. 2021 ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటింగ్ చేస్తున్న బెయిర్ స్టోను కోహ్లీ స్లెడ్జ్ చేస్తాడు. మరొవైపు కోహ్లీపై మ్యాచ్ రిఫరీ కఠిన చర్యలు తీసుకున్నారు. ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించాడనే కారణంతో అతని మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధించడంతో పాటు ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించారు. ఈ ఘటన నేపథ్యంలో విరాట్ కోహ్లీపై ఓ మ్యాచ్ నిషేధం పడుతుందని కూడా జోరుగా చర్చ సాగింది. కానీ అంపైర్ల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన మ్యాచ్ రిఫరీ.. ఐసీసీ నిబంధనల ప్రకారం లెవల్-1 నేరంగా పరిగణించి 20 శాతం మ్యాచ్ ఫీజు కోతతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించాడు. 24 నెలల కాలంలో ఏ ఆటగాడైన నాలుగు డీమెరిట్ పాయింట్స్ పొందితే ఒక టెస్ట్ మ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధిస్తారు. అయితే విరాట్ కోహ్లీ ఖాతాలో ఒక్క డీమెరిట్ పాయింట్ కూడా లేదు. రాబోయే రెండేళ్లలో కోహ్లీ మరో డీ మెరిట్ పాయింట్స్ పొందితే ఓ మ్యాచ్ నిషేధం ఎదుర్కోవాల్సి ఉంటుంది.  ఆటగాడి పట్ల కోహ్లీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లు విరాట్ కోహ్లీ తీరును తప్పుబట్టారు. కోహ్లీ ఉద్దేశపూర్వకంగానే సామ్ కోన్‌స్టాస్‌ను ఢీ కొట్టాడని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అన్నాడు. ఈ ఘటనపై మ్యాచ్ రిఫరీ కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

# బెన్ డకెట్ విధ్వంసకర బ్యాటింగ్



ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఒకే ఓవర్‌లో 6 బౌండరీలు బాదాడు. ఆస్ట్రేలియా ఫ్రాంచైజీ టీ20 క్రికెట్ టోర్నీ బిగ్ బిష్ లీగ్(బీబీఎల్)లో మెల్ బోర్న్ స్టార్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న బెన్ డకెట్.. సిడ్నీ సిక్సర్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. అకీల్ హొసైన్ వేసిన ఓవర్‌లో వరుసగా 6 బౌండరీలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సిడ్నీ సిక్సర్స్ బౌలింగ్ ఎంచుకోగా.. మెల్ బోర్న్ స్టార్స్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన బెన్ డకెట్.. పవర్ ప్లేలోని చివరి ఓవర్‌లో వరుసగా 6 బౌండరీలు బాదాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో బెన్ డకెట్ 29 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 పరుగులు చేశాడు. దాంతో మెల్ బోర్న్ స్టార్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. బెన్ డకెట్‌కు తోడుగా గ్లేన్ మ్యాక్స్‌వెల్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32) రాణించాడు. సిడ్నీ సిక్సర్స్ బౌలర్లలో జాక్సన్ బర్డ్ మూడు వికెట్లు తీయగా.. బెన్, టాడ్ ముర్ఫీ రెండేసి వికెట్లు పడగొట్టారు. అకీల్ హొసైన్, హేడన్ కేర్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సిడ్నీ సిక్సర్స్ 18.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. 8 వికెట్ల తేడాతో మెల్ బోర్న్ స్టార్స్‌ను చిత్తు చేసింది. జేమ్స్ విన్స్(58 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 101 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. జోష్ ఫిలిప్పి(23 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42), జోర్డాన్ సిల్క్(19 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 34) రాణించారు. మెల్ బోర్న్ బౌలర్లలో టామ్ కరన్, ఉసామ మిర్ చెరో వికెట్ తీసారు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో బెన్ డకెట్ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. రూ. 2 కోట్ల కనీస ధరతో అందుబాటులో ఉన్న అతన్ని ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు.


ప్రజాభూమి

# గుర్తుపట్టని విధంగా అమలాపాల్



సినిమా రంగంలోకి చాలా మంది హీరోయిన్లుగా వస్తుంటారు. కానీ, అందులో కొందరు మాత్రమే తమదైన సినిమాలు, పాత్రలు లేదా మరికొన్ని విషయాలతో సెన్సేషన్‌గా మారుతుంటారు. అలాంటి వారిలో అమలా పాల్ ఒకరు. అందంతో పాటు నటనతోనూ మెప్పించిన ఈ ముద్దుగుమ్మ.. సౌత్ మొత్తంలో మంచి ఫాలోయింగ్‌తో పాటు మార్కెట్‌ను కూడా ఏర్పరచుకుని సత్తా చాటుతోంది.వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ ఫామ్‌లో ఉన్నప్పుడే అమలా పాల్ తమిళ దర్శకుడు విజయ్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కెరీర్‌కు బ్రేక్ ఇచ్చేసింది. అయితే, ఆ తర్వాత విజయ్ కుటుంబంతో అమలా పాల్‌కు విభేదాలు తలెత్తాయి. దీంతో వీళ్లిద్దరూ విడాకులు తీసుకున్నారు. విజయ్‌తో విడిపోయిన తర్వాత అమలా పాల్ మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేసి వరుసగా మూవీలు చేస్తోంది.అనంతరం తన స్నేహితుడు జగత్ దేశాయ్‌ను పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రకటించింది. పుట్టినరోజు సందర్భంగా ఆమె ఇచ్చిన పార్టీకి హాజరైన ఆ కుర్రాడు.. అందరి ముందే ప్రపోజ్ చేశాడు. అనంతరం వీళ్లిద్దరూ అగ్నిసాక్షిగా ఒక్కటయ్యారు. ఇక, వివాహం చేసుకున్న కొంత కాలానికే అమలా పాల్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఓనమ్ సందర్భంగా తన కొడుకు ఫొటోలను కూడా పంచుకుంది.తల్లైన తర్వాత సినిమాలకు దూరంగా ఉంటోన్న స్టార్ హీరోయిన్ అమలా పాల్.. తన ఖాళీ సమయాన్ని మాత్రం ఎక్కువగా సోషల్ మీడియాలోనే గడుపుతోంది. ఇందులో భాగంగానే తరచూ తనకు, తన ఫ్యామిలీకి సంబంధించిన కొన్ని ఫొటోలను షేర్ చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అమలా పాల్ తీసుకున్న కొన్ని పిక్స్‌ను ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది.అమలా పాల్ తాజాగా షేర్ చేసిన ఫొటోలు నెటిజన్లను కాస్త ఆశ్చర్యం కలిగించాయి. దీనికి కారణం ఆమె గతంలో కంటే చాలా బొద్దుగా కనిపించడమే. ఈ లుక్కులో కూడా ఆమె చాలా అందంగా ఉందని అంటున్నారు. అంతేకాదు, కాసింత గ్లామర్ షో కూడా చేస్తూ ఈ ముద్దుగుమ్మ రచ్చ లేపేసింది. ఇంకేముంది.. ఈ ఫొటోలకు నెటిజన్ల నుంచి భారీ స్థాయిలో స్పందన వస్తోంది. ఫలితంగా ఇవి చాలా తక్కువ సమయంలోనే విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మొత్తంగా అసలు ఆమెను గుర్తుపట్టలేకపోయాం అంటూ చాలా మంది చెబుతున్నారు. దీంతో అమలా పాల్ సినిమాలు చేయకున్నా మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచింది.

# 300 ఇన్‌స్పిరేషన్‌తో మెగా మేనల్లుడు



మెగా మేనల్లుడు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు. అలాగే సమాజ సేవ పట్ల ఆసక్తి చూపిస్తుంటాడు. ఆ మధ్య ఓ చిన్న పాపకి సంబంధించిన వీడియో షేర్ చేసి తప్పులకు పాల్పడిన వారిని కటకటాల పాలు చేసాడు. దీంతో అతడు రియల్ హీరోలా అయ్యాడు. అలాగే అప్పుడప్పుడు రాజకీయాల గురించి స్పందిస్తుంటాటు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ బలోపేతం కోసం తాను చేయాల్సిందల్లా బ్యాకెండ్ లో చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతడు రాజకీయాల్లోకి వస్తాడా అన్న సందేహాలు సైతం తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాజకీయాల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన ప్రస్తుతానికి లేదు. పాలిటిక్స్ లోకి రావాలంటే ఎన్నో విషయాలపై, ప్రజల సమస్యలపై అవగాహన ఉండాలి. వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ప్రస్తుతం నా ఫోకస్ అంతా సినిమాలపైనే ఉంది. ఎన్నో విభిన్నమైన సినిమాలు చేయాలని ప్లాన్ చేసుకుంటున్నాఅని అన్నారు. ప్రస్తుతం సాయి దుర్గతేజ్ హీరోగా 18వ సినిమా తెరకెక్కుతోంది. దీనికి రోహిత్ కేపీ అనే కొత్త కుర్రాడు దర్శకత్వం వహిస్తున్నాడు. సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో తొలి భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతుంది. బడ్జెట్ 150 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. అలాగే ఈ సినిమా స్టోరీ గురించి రివీల్ చేసాడు. హాలీవుడ్ చిత్రం 300 యోధులు కథని ఆధారంగా రాసుకున్న కథగా చెప్పుకొచ్చాడు. ఆ సినిమా స్ఫూర్తితోనే దీన్ని తెరకెక్కిస్తున్నాం అన్నాడు. సినిమాలో ఎన్నో సర్ ప్రైజ్ లుంటాయి. తెలుగు అభిమానులంతా ఇది మా సినిమా అని గర్వంగా చెప్పుకునేలా ఉంటుందన్నాడు. ఇప్పటికే షూటింగ్ 30 శాతం పూర్తియందన్నాడు. కెరీర్ లో తొలి భారీ బడ్జెట్ చిత్రమని, ఎంతో బాధ్యతతో చేయాల్సిన ప్రాజెక్ట్ గా చెప్పుకొచ్చాడు.

# దివి నేచర్ ఎన్‌కౌంటర్.. తడిసిన అందాలతో



సోషల్ మీడియా ద్వారా తరచూ తన అందం, ఫిట్‌నెస్ స్టిల్స్ ని షేర్ చేసుకునే దివి, ఈసారి మరో అద్భుతమైన ఫోటోషూట్ తో అభిమానుల మనసు గెలుచుకుంది. ఆమె ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోలు పంచుకోగా, వాటిలో స్విమ్మింగ్ పూల్ లో ప్రకృతి ఒడిలో ఆనందంగా విహరిస్తూ కనిపించింది. ఈ ఫోటోలపై అభిమానులు అమితమైన ఆదరణ చూపిస్తూ, ఫిదా అవుతున్నారు. ఇక ఈ ఫోటోలతో పాటు దివి ఇచ్చిన క్యాప్షన్ కూడా అందరి హృదయాలను కదిలించింది. "సహజమైన కొలనులో ఈత కొట్టడం ద్వారా రోజును ప్రారంభించడంలో నిజంగా ఏదో అద్భుతం ఉంది, దాని చుట్టూ ప్రకృతి అందాలు ఆకట్టుకుంటాయి..." అంటూ నేచర్ లో ఉన్న అందాన్ని, ప్రశాంతతను చాలా అందంగా వివరిస్తూ తన ఫీల్ ని వ్యక్తపరిచింది. ఈ పిక్స్ చూస్తేనే మనసుకు ఆహ్లాదంగా అనిపిస్తుండగా, దివి తన ఫిజిక్ తో కూడా ట్రెండ్ సెట్ చేసింది. ప్రకృతి మధ్యన స్విమ్ చేస్తూ, పూల్ లో నీటిలో తేలుతూ తన ఆనందాన్ని వెలిబుచ్చిన దివి, ఉదయపు కాంతిలో మెరిసిపోతోంది. ఇలా ప్రకృతి అందాలు, పక్షుల చప్పుడు, వీస్తున్న కమ్మని గాలిలో ఆమెకి లభించిన ప్రశాంతత.. అందరిని కట్టిపడేసింది. ఈ మేజికల్ మూమెంట్స్ ఆమె అభిమానులను ఇన్‌స్టాగ్రామ్‌లో తెగ ఆకట్టుకుంటున్నాయి. వీటితో పాటు, దివి తన పుట్టుక ప్రకృతి దగ్గరకి తిరిగి రావడానికి, అందులోని సౌందర్యాన్ని ఆస్వాదించడానికి, అనుభవించడానికి ఎంత ప్రేమ చూపిస్తుందో కూడా వెల్లడించారు. ప్రస్తుతం దివి ఫిట్‌నెస్, గ్లామర్ ని కేవలం తెరపై మాత్రమే కాదు, సోషల్ మీడియాలో కూడా హైక్ట్ చేస్తూ, తన అభిమానులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటోంది. ఇక ఆమె ఇటీవల పలు సినిమాలతో వెబ్ సీరీస్ లతో ఆకట్టుకుంది. తమిళంలో కూడా ఒక ప్రాజెక్టు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# మెగాస్టార్‌తో కింగ్.. ఈ కాంబోలో సినిమా పడితే..



మెగాస్టార్ చిరంజీవి, కింగ్ నాగార్జున ప్రస్తుతం సీనియర్ హీరోల కేటగిరీలో టాప్ ఫాలోయింగ్ ఉన్న స్టార్స్. వీరిద్దరూ లుక్స్ పరంగా, ఫిజికల్ మెయింటెనెన్స్ పరంగా యంగ్ స్టార్ హీరోలతో పోటీ పడుతున్నారని చెప్పొచ్చు. వయస్సు పెరుగుతున్న కొద్దీ వీరి అందం కూడా మరింత పెరిగిపోతోంది. వయసులో ఇద్దరు 60ం దాటిన కూడా అదే గ్రేస్, అదే స్మార్ట్ లుక్స్ తో ఫ్యాన్స్‌ని మెస్మరైజ్ చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి రాజకీయాలకు స్వస్తి చెప్పి మరల నటుడిగా రీఎంట్రీ ఇచ్చిన తర్వాత కొంతకాలం లుక్స్ పరంగా ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. అయితే 'వాల్తేరు వీరయ్య' సినిమాలో అదిరిపోయే లుక్‌లో, ఒకప్పటి గ్రేస్‌ని పెర్ఫామెన్స్ లో చూపిస్తూ అందరిని అలరించారు. ప్రస్తుతం చిరంజీవి వశిష్ట మల్లిడి దర్శకత్వంలో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఆల్ మోస్ట్ అయిపోయింది. సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ ' గేమ్ చేంజర్' కోసం తప్పుకున్నారు. 2025 మే 9న ఈ చిత్రం థియేటర్ లలోకి రాబోతోంది. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం కింగ్ నాగార్జున అక్కినేని నాగేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని ఏఎన్నార్ నేషనల్ అవార్డుని మెగాస్టార్ చిరంజీవికి ప్రకటించారు. ఇక ఈ అవార్డుల వేడుక కోసం కింగ్ నాగార్జున తాజాగా చిరంజీవిని కలిసి ఇన్విటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారిద్దరూ కలిసి ఫోటోలకి ఫోజులిచ్చారు. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇద్దరు కూడా ఒకరిని మించి ఒకరు హ్యాండ్సమ్ లుక్ లో ఈ ఫోటోలలో మెరిసిపోతూ ఉండటం విశేషం. మెగాస్టార్ చిరంజీవి టీ షర్ట్ వేసుకుని, కింగ్ నాగార్జున కలర్ ఫుల్ షార్ట్, కార్లింగ్ హెయిర్, స్టైలిష్ గడ్డంతో చాలా మోడ్రన్ గా కనిపిస్తున్నారు. ఫోటోలలో ఇద్దరిని చూస్తుంటే యంగ్ హీరోల మాదిరిగా ఉన్నారనే మాట వినిపిస్తోంది. అభిమానులు కూడా అలాగే కామెంట్స్ చేస్తూ ఉండటం విశేషం. ప్రస్తుతం మల్టీస్టారర్ చిత్రాల ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో వీరిద్దరూ ఒకే సినిమాలో స్క్రీన్ పై కనిపిస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇదిలా ఉంటే అక్కినేని నాగేశ్వరావు 100వ జయంతి సెలబ్రేషన్స్ త్వరలో జరగబోతున్నాయి. దీనికి ముఖ్య అతిథిగా అమితాబ్ బచ్చన్ రాబోతున్నారు.

# డ్యాన్స్ మాస్టర్ కేసు విషయంలో చిన్మయి మరో కామెంట్



ఆడవాళ్ళపై వేధింపులు ఎప్పటి నుంచో ఉన్నాయని.. అయితే మీటూ వచ్చిన తర్వాత చాలా మంది తాము ఎదుర్కొన్న వేధింపులపై బయటకొచ్చి మాట్లాడటం మొదలెట్టారని చిన్మయి చెప్పుకొచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఇండస్ట్రీలోనే కాకుండా సమాజంలో కూడా మహిళలు ఎదుర్కొనే వేధింపుల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేవలం సినిమా ఇండస్ట్రీలో మాత్రమే కాకుండా అన్ని చోట్ల ఆడవాళ్ళపై వేధింపులు ఉన్నాయని అన్నారు. జానీ మాస్టర్ కేసు గురించి ఇంటర్వ్యూలో యాంకర్ అడిగినపుడు చిన్మయి ఆసక్తికర కామెంట్స్ చేశారు. టీనేజ్ లో ఎదురయ్యే ఇబ్బందులు చెప్పడానికి కొన్ని అడ్డంకులు ఉండొచ్చు. అయితే ఒక వయస్సు పెరిగే కొద్దీ ఆలోచనలో కూడా మార్పు వస్తుంది. దానికి తగ్గట్లుగానే ఫేస్ చేసే ఇష్యూస్ మీద రియాక్ట్ అవుతూ ఉంటాం. అలాగే జానీ మాస్టర్ ఇష్యూలో కూడా ఆమె రియాక్ట్ అయ్యి ఉండొచ్చని చిన్మయి చెప్పుకొచ్చారు. తాను ఇండస్ట్రీలో వేధింపులు ఎదుర్కొన్నానని చెప్పినపుడు ఏ ఒక్కరు నాకు సపోర్ట్ చేయలేదు. అలా బయటకి చెప్పినందుకు అవకాశాలు లేకుండా చేశారు. కొంతమంది ఫోన్ చేసి సలహాలు ఇచ్చారని అన్నారు. ఆడవాళ్ళపై వేధింపులు అన్ని రంగాలలో ఉన్నాయి. చాలా మంది వేధింపులకి గురయ్యే వారు ఉన్నారు. పెద్ద పెద్ద వారు కూడా ఆడవాళ్ళని వేధించిన కేసులు ఉన్నాయి. అయితే సినిమా ఇండస్ట్రీ అనేది అందరికి ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందని ఆమె తెలిపారు. మీటూ అనేది కలెక్టివ్ ఫైట్. ఇందులో అన్ని రంగాలలో వేధింపులు ఎదుర్కొన్న మహిళలు ఉన్నారని చిన్మయి చెప్పారు . సమాజంలో జరుగుతున్న సంఘటనల పైన, ఆడవారిపై జరిగే వేధింపుల మీద రియాక్ట్ అయితే సోషల్ మీడియాలో తనపై నెగిటివ్ కామెంట్స్ పెడుతూ ఉంటారు. ట్రోల్ చేస్తారు. ఇంట్లో భర్తకి వంటచేసుకోమని సలహా ఇస్తారు. అయితే నాకు బిగ్గెస్ట్ సపోర్ట్ నా భర్త. రాహుల్ లాంటి హస్బెండ్ ఉండబట్టి నేను ఇంత స్ట్రాంగ్ గా మాట్లాడగలుగుతున్నాను. నేనేంటో రాహుల్ కి తెలుసు. నేను ఏం మాట్లాడిన దానిని అర్థం చేసుకుంటాడు. ఇప్పటికి సొసైటీలో ఆడవాళ్ళపై అన్ని రకాలుగా వేధింపులు ఉన్నాయి. మహిళలు కూడా వాటిని భరిస్తున్నారు. సొసైటీలో జరిగే మేజర్ క్రైమ్స్‌లలో ఆడవాళ్లు బాధితులుగా ఉన్నారు.